సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం 22, సెప్టెంబర్ 2024
8 పేజీలు



# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత...

**శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**పారను చేత పట్టి... పిచ్చి చెట్లను తొలగించిన కలెక్టర్**



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- జిల్లాలో ఈ నెల 17 నుంచి చేపట్టిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా యువజన క్రీడలు, జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖల ఆధ్వర్యంలో శనివారం లక్ష్మీదేవిపల్లిలోని శ్రీ రామచంద్ర డిగ్రీ కాలేజీలో నిర్వహించిన శ్రమదానం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రామచంద్ర డిగ్రీ కళాశాల ఆవరణలో క్రీడాకారులకు కావలసిన విశాలమైన స్థలం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ నిధుల నుండి రన్నింగ్ ట్రాక్, హాకీ కోర్టు, వాలీబాల్ కోర్టు, స్విమ్మింగ్ పూల్, అన్ని రకాల క్రీడలకు సంబంధించిన సదుపాయాలు సమకూర్చుతామని తెలిపారు. 2లో



## ముగ్గురు మైనర్ బాలికలపై

# కామపిశాచి లైంగిక దాడి

- పెద్దమనుషుల సమక్షంలో పరిష్కారం కాకపోవడంతో వెలుగుచూసిన ఘటన
- బాధితులు ఫిర్యాదు మేరకు పోలీసుల విచారణ

వివరాలు 2లో..

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) - మానవత్వం మంటగలసింది... అభం శుభం ఎరగని ముగ్గురు ఆరేండ్ల మైనర్ బాలికలను ఒక గదిలో బంధించి అత్యాచారయత్నం చేశాడు ఒక మైనర్ కామపిశాచి. అందులో ఒక బాలిక తప్పించుకొని పోయి ఇంట్లో చెప్పడంతో బయటికి పొక్కకుండా పెద్దమనుషుల పంచాయతీతో కాలయాపన జరిగింది. ఘటన జరిగి ఒకరోజు గడిచినప్పటికీ బయటికి పొక్కకుండా పెద్ద మనుషులు జాగ్రత్త పడ్డారు. అయినా కూడా ఆ నోట ఈ నోటా పాకి ఘటన వెలుగు చూడటంతో బాధిత కుటుంబాలు శనివారం రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమన్వయంతో

# విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పేరెంట్ టీచర్స్ మీటింగ్ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



ఖమ్మం, (సూర్య బ్యూరో) : విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాలలోని ఉపాధ్యాయులు సమన్వయంతో కలసికట్టుగా పనిచేస్తే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శనివారంహాజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పేరెంట్, టీచర్స్ మీటింగ్ సమావేశంలో పాల్గొన్నారు. 2లో

## అడవుల్లో ఏళ్లనాటి చెట్లను నరికి

# కొల్లగొడుతున్న దొంగలు



2లో

- ప్రశాంతమైన అడవిలో రంపాల మోతతో కోత
- నేల కొరుగుతున్న అటవీ సంపద
- చోద్యం చూస్తున్న అటవీ శాఖ అధికారులు



## మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని బీజేపీ సేవా కార్యక్రమాలు

- ఈనెల 17 నుండి అక్టోబర్ 2వరకు సేవా పక్వాడ
- ఈనెల 25 పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ
- దేశవ్యాప్తంగా 10 కోట్ల మేర బీజేపీ సభ్యత్వ నమోదు
- బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు

3వ పేజీలో...







# అడవుల్లో ఏళ్లనాటి చెట్లను నరికి కొల్లగొడుతున్న దొంగలు





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల పరిధిలో అడవుల్లోని అటవీ సంపదను కొందరు అక్రమార్కులు దర్జాగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అడవుల్లో ఏళ్లనాటి పెద్ద పెద్ద వృక్షలను నరికి రంపాల ద్వారా ముక్కలు చేసి కోల్లగొడుతున్నారు. ఇళ్లలో, పొలాల్లో పెంచుకున్న కొన్ని జాతుల చెట్లను సైతం నరకాలంటే జనం భయపడేవారు. స్థానిక అటవీ అధికారుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. ప్రజల కనీస అవసరాలు వంట కలప, కంచెలు అవసరం ఉంటే అడవిలోకి గొడ్డలితో వెళ్లాలంటేనే భయంతో వణికి పోయేవారు. అటవీశాఖ అధికారులు, ఉద్యోగులు పట్టుకొని గొడ్డళ్ళను సైతం స్వాధీనం చేసుకునేవారు. ఎడ్ల బండ్లను ఆఫీసుకు తరలించి కేసులు పెట్టి జరిమానాలు విధించేవారు. అంతలా అటవీశాఖ నిబంధనలు కఠినంగా ఉండేవి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అడవుల సంరక్షణ,అభివృద్ధి కోసం నిబంధనలు మరింత కఠినతరంగా మారాయి. అటవీశాఖ అనుమతి లేకుండా అడవిలోకి అడుగు పెట్టటానికి కూడా వీల్లేదు. అటవీశాఖ యంత్రాంగం నిరంతరం అడవిని కంటికి రెప్పలా కాపాడుతు వస్తోంది. గత కొంత కాలంగా ఏమైందో ఏమో కానీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం, జూలూరుపాడు అటవీశాఖ రేంజ్ పరిధిలో ఎన్నో ఏళ్ల నాటి నుంచి ఉన్న చెట్లు నేలకొరుగుతున్నాయి.అటవీ ప్రాంతాల్లో కలప దొంగలు కొందరు హల్ చల్ చేస్తున్నారు. తెల్లారింది మొదలు అర్ధరాత్రి దాకా అడవుల్లోనే మకాం వేస్తు అక్రమంగా నరికిన కలపను తరలిస్తున్నారు. అడవుల్లో ఎక్కడ చూసినా కలపను తరలించే దొంగల ముఠాలే కనిపిస్తున్నాయి. వారి చేతుల్లో పడవేసిన చెట్లను సైజుల్లో కత్తిరించే రంపపు మిషన్లు కూడా ఉంటున్నాయి. మానవాళికి ప్రకృతి వరప్రసాదమైన పచ్చని చెట్లు రంపాల కారణంగా నేలకొరుగుతున్నాయి. గ్రామాల్లో కలప అక్రమ వ్యాపారానికి కొంతమంది ముఠాలుగా ఏర్పడుతున్నారు. వీరంతా అడవులు, గుట్టల పైకి తెల్ల వారంగనే వెళ్ళి, పచ్చని ప్రశాంతంగా ఉండే ఆ ప్రాంతమంతా నేడు రంపాల మోతతో మారు మోగిపోతొంది. ఒకప్పుడు టేకు, నారవేపె కలపకు మంచి డిమాండ్ ఉండేది.ఈ కలప కోసం అక్రమార్కులు అడవుల్లో తిష్ట వేసి చెట్లను గొడ్డలితొ నరికి తరలించేవారు. కాలం మారుతున్న కొద్ది మార్పులు చోటు చేసుకుని రంపపు మిషన్ లు తొడయ్యాయి. కలప అక్రమార్కులు ఇప్పుడు ఏ చెట్టును కూడా వదలడం లేదు. తుమ్మ, చింత, నర్లేగి, నెమలి, వేప, బ్రహ్మేడి, మామిడి వంటి మారుజాతి చెట్లను సైతం నరికి సొమ్ముచేసుకుంటుంన్నారు. అడవుల్లోనే అవసరమైన సైజులో ముక్కలు చేస్తు, చివరకు కలపను కూడా అక్కడే లారీల్లో లోడ్ చేసి తరలిస్తున్నారు. ఈ కలప అక్రమ రవాణా మండలంలో పెద్ద స్థాయిలో నడుస్తోంది. ఏన్కూరు, సుజాతనగర్, చంద్రుగొండ మండలాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు ఈ కలప మాఫియాలో కీలకంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు. వీరు దర్జాగా మండల కేంద్రంలోనే కారా?నా ఏర్పాటు చేశారు. గుట్టలు, సీతారామ ప్రాజెక్టు కాలువ పక్కన, ఎక్కడబడితే అక్కడే కలప కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. చిన్నపాటి కలప డిపోగా ఏర్పాటు అవుతుంది. యంత్రాలతో అక్కడే కలప బెరడును కూడా తొలగిస్తున్నారు. ఈ అక్రమ వ్యాపారాన్ని సక్రమంగా చేసుకునేందుకు కొత్త ఆలోచనకు తెర తీశారు. సుబాబుల్, జామాయిల్ కలపను రైతుల నుంచి కొనుగోలు చేసి, లారీల కింది భాగంలో ఖరీదైన కలపను ఉంచి,పైన జామాయిల్ కలపతో లోడు చేస్తారు.ఇక్కడి నుంచి మహారాష్ట్ర ప్రాంతానికి అక్రమంగా లారీల్లో కలపను తరలిస్తున్నారు.ఈ కలప మాఫియా దందా గత కొద్ది కాలంగా మండల కేంద్రంలో దర్జాగా నడుస్తోంది.పెట్టుబడి లేని వ్యాపారం కావడంతో గ్రామాల్లో చాలామంది కలప సేకరణ కోసం ముఠాగా ఏర్పడుతున్నారు. ఒక్కో ముఠా కలిసి రంపపు మిషన్లు కొనుగోలు చేస్తున్నారు. రోజంతా చెట్లను నరికి కలపను టాటా ఏసీ,ట్రాక్టర్లలో లోడ్ చేసుకొని కలపదందా కేంద్రానికి తీసుకొచ్చి అమ్ముకుంటారు. ఇంత జరుగుతున్నా అటవీశాఖ యంత్రాంగం చూసినా చూడనట్లుగా వ్యవహరిస్తోంది.పైగా మండల కేంద్రంలో అటవీ రేంజ్ కార్యాలయం కూడా ఉంది. రేంజర్ తో పాటు, సెక్షన్ ఆఫీసర్లు,బీట్ ఆఫీసర్లు కూడా ఈ ప్రాంతంలో నిత్యం తిరుగుతుంటారు.అప్పుడప్పుడు మొక్కుబడిగా జరిమానాలు విధించడం, కేసులు పెట్టడం చేస్తున్నారు. అంతేగాని కలప అక్రమ దందాను పూర్తి స్థాయిలో నియంత్రించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇన్నాళ్లు అటవీ శాఖ అధికారులంటే ప్రజలకు భయం ఉండేది. అడవులను కంటికి రెప్పలా కాపాడాల్సిన అటవీ శాఖ అధికారులు అక్రమ సంపాదన కోసం అక్రమార్కులతో కుమ్మక్కయ్యారనే విమర్శలు ప్రజల్లో చర్చనీ యాంశంగా మారాయి. కొంతమంది అటవీ అధికారులు కలప అక్రమ దందా కొనసాగించే వారి పట్ల అనుసరిస్తున్న తీరు కారణంగా ఆ శాఖ అభాసుపాలవుతుంది. పర్యవసానంగా పచ్చని చెట్లతో ఎన్నో ఏళ్ల నుంచి కళకళలాడుతున్న అటవీ సంపద ప్రాంతమంతా కనుమరుగవుతోంది. కాసులకు కక్కుర్తి పడుతున్న అటవీ అధికారుల తీరు కారణంగానే కలప మాఫియా ఆగడాలు పెట్రేగిపోతున్నాయని ప్రజలు చర్చుకుంటున్నారు. మండల ప్రాంతాల్లో అక్రమార్కుల ఇష్టారాజ్యంగా జరుగుతున్న కలప మాఫియా, కలప ఆక్రమం నియంత్రణ కోసం జిల్లా అటవీశాఖ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి,అక్రమార్కులతో చేతులు కలిపిన అటవీ అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ముగ్గురు మైనర్ బాలికలపై కామపిశాచి లైంగిక దాడి

మొదటి పేజీ తరువాయి

ఉన్నతాధికారుల సూచనల మేరకు పోలీస్ సిబ్బంది ఘటన జరిగిన ప్రదేశానికి వెళ్లి దర్యాప్తు ప్రారంభించారు.వివరాల్లోకి వెళితే ఇల్లందు పట్టణంలోని ఒక కాలనీలో కూలి నాలి చేసుకుంటూ కొన్ని కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. శుక్రవారం ఉదయం యధావిధిగా ఆయా కుటుంబాలు కూలి పనులకు వెళుతూ చిన్నపిల్లలను ఇంట్లో వదిలి వెళ్తుంటారు. నేపథ్యంలో అవే కుటుంబాలకు చెందిన ఒక మైనర్ యువకుడు ముగ్గురు బాలికలను మచ్చగా చేసుకుని అందులో ఒక బాలిక ఇంట్లో లైంగిక దాడికి పాల్పడ్డాడు. వెంటనే ఆ ముగ్గురిలో ఒక బాలిక తప్పించుకొని ఇంటికి వెళ్ళింది. అనంతరం ఒక బాలికకు రక్తస్రావం అవుతుండటంతో హుటాహుటిన ఆసుపత్రికి తీసుకువెళ్లినట్టు తెలిసింది. అనంతరం ఆ కాలనీ పెద్దలు ఆ యువకుని తల్లిదండ్రులతో మాట్లాడి కాలయాపన చేసినట్లు బాధిత కుటుంబాలు తెలియజేశాయి. ఇదే విషయం స్థానిక సిడిపిఓ కు తెలియడంతో ఆ ప్రాంతానికి వెళ్లి విచారణ చేపట్టినట్లు తెలిసింది. అయితే పంచాయతీ జరిపిన పెద్దమనుషులు బయటకు చెప్పొద్దని హెచ్చరించడంతో అధికారులు విచారణ జరపడంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

# ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమన్వయంతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

మొదటి పేజీ తరువాయి









ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించడం కోసం ఉపాధ్యాయులు నిరంతరాయంగా కృషి చేస్తున్నారని, పాఠశాలలో జరుగుతున్న అంశాలను ఉపాధ్యాయులు రెగ్యులర్ గా, వాట్సాప్ లేదా డైరీ ద్వారా తల్లిదండ్రులకు సమాచారం అందిస్తారని, పాఠశాలలో ఏం నేర్చుకుంటున్నారో ప్రతి రోజు ఇంటి వద్ద తల్లిదండ్రులు పరిశీలించాలని, ప్రతిరోజు కొంత సమయం ఇంటి వద్ద పిల్లలు చదివే విధంగా చూడాలని కోరారు. ప్రతి రోజు పాఠశాలలో ఇంగ్లీషు, స్పోర్ట్స్ ప్రత్యేకపీరియడ్ ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పాఠశాలలో నిర్వహించే పేరెంట్, టీచర్స్ మీటింగ్ లకు తల్లిదండ్రులు రెగ్యులర్ గా హాజరుకావాలని, ప్రతి సబ్జెక్టులో తమ పిల్లల పురోగతి వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని కలెక్టర్ తెలిపారు.హాపిల్లలు ఏ సబ్జెక్ట్ లో వెనకబడి ఉన్నారు, అందులో పురోగతి సాధించేందుకు తీసుకుంటున్న చర్యలు గురించి సంబంధిత ఉపాధ్యాయులతో చర్చించాలని కలెక్టర్ అన్నారు. పాఠశాలల్లో ఉన్న వసతులను కూడా పేరెంట్, టీచర్స్ మీటింగ్ సందర్భంగా తల్లిదండ్రులు పరిశీలించాలని, పిల్లలకు అందిస్తున్న ఆహారం నాణ్యత, పాఠశాలల్లో ఉన్న టాయిలెట్స్, తరగతి గదులు మొదలగు వసతులను పరిశీలించాలని, ఏవైనా సూచనలు ఉంటే తెలియజేస్తే వచ్చే పేరెంట్ టీచర్స్ మీటింగ్ నాటికి సవరించే ప్రయత్నం చేస్తామని కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులు ముందస్తుగా తప్పనిసరిగా విద్యార్థులను రెగ్యులర్ గా పాఠశాలలకు పంపాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో టిఎల్ఎం ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాల బోధన చేస్తున్నామని, ప్రతి విద్యార్థికి పాఠ్యాంశాలు అర్థమయ్యే విధంగా శ్రద్ధ చూపించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.పేరెంట్ టీచర్స్ సమావేశం సందర్భంగా పాఠశాలలో ఉన్న సమస్యలు, ఇతర అంశాలను తల్లిదండ్రుల నుంచి తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలలో అదనపు టాయిలెట్ల నిర్మాణానికి, ఉన్న టాయిలెట్ లు పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, పాఠశాలలోని టాయిలెట్స్, వంట గది , ఆర్.ఓ. ప్లాంట్ గది, కిచెన్ గార్డెన్ లను పరిశీలించారు.హఆర్.ఓ. ప్లాంట్ మరమ్మత్తు పనులు పూర్తి చేసి వెంటనే అందుబాటులోకి తీసుకొని రావాలని సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత...






కళాశాలలో పూర్వం చదువుకున్న విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు అందరూ సమిష్టిగా పనిచేసి కళాశాల మైదానాన్ని క్రీడాకారులకు మరింత సౌకర్యవంతంగా తయారు చేద్దామన్నారు. కళాశాల మైదానంలో పెరిగిన పిచ్చి చెట్లు గడ్డి పొదలు, పంచాయతీ సిబ్బందితో పాటు కళాశాల విద్యార్థులు కలిసి తొలగించాలని సూచించారు. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో మహిళలు తడి, పొడి చెత్త వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని దానివల్ల ప్రభుత్వానికి సహాయపడిన వారు అవుతారని అన్నారు. ప్రజలు, అధికారులు శానిటైజషన్ సిబ్బంది సహకారం వల్ల అతి కొద్ది కాలంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను పరిశుభ్ర జిల్లాగా మార్చేందుకు కృషి చేద్దామన్నారు. పరిసరాల పరిశుభ్రతే మనందరి బాధ్యతగా ముందుకు సాగాలని అని కలెక్టర్ అన్నారు. కొత్తగూడెం పాల్వంచ పట్టణాల్లోని ఖాళీ స్థలాలు, పార్కులను అభివృద్ధి పరిచి పిల్లలు ఆడుకోవడానికి వీలుగా మారుస్తామన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంలో ప్రజలు ప్రముఖ పాత్రను పోషించేందుకు గాను ప్రతి ఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమాల్లో పాల్గొవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా యువజన క్రీడా అధికారి పరందామ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, విద్యాశాఖ నుండి సైదులు, ఎస్ ఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వనజ, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవిపల్లి ఎంపీడీవో బీవీ చలపతి, ఎన్ఎస్ఎస్ అధికారి పూర్ణచందర్, హాకీ కోచ్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపేందర్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ కొండా బత్తుల ఉపేందర్ ఇటీవల గుండెకు శాస్త్ర చికిత్స చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శనివారం ఆయనను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, నెల్లిపాక సహకార సంఘ అధ్యక్షుడుతూక్కని మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పేద ఆర్యవైశ్య ల దరఖాస్తులు మండల అధ్యక్షులకు అందజేయాలి

### పసుమర్తి రామభద్రం..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** శ్రీ వాసవి ట్రస్ట్ ద్వారా పేద ఆర్యవైశ్య యువతులకు విద్యా వివాహం కొరకు చేయూతనిచ్చే దిశలో ఈనెల 20వ తేదీ నుండి 30వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ మండల ఆర్యవైశ్య సంఘం ద్వారా డివిజన్ కార్యాలయానికి పంపించడం



జరుగుతుందని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రామభద్రం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యా వివాహం కొరకు ఆర్యవైశ్య పేద యువతులు దరఖాస్తులను చేసుకోవాలని ఆయన కోరారు. ఈ క్రమంలోనే శ్రీ వాసవి ట్రస్ట్ ద్వారా పేదలకు నిర్వహించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## 15వ వార్డులో ఘనంగా శ్రీమంత, అన్న ప్రసన్న కార్యక్రమాలు



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పోషకార మహొత్సవ కార్యక్రమాలు స్థానిక15 అవార్డు వెంగళరావు కాలనీ అంగన్వాడి కేంద్రంలో లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సిడిపిఓ అరుణకుమారి మాట్లాడుతూ గర్భిణి స్త్రీలకు, బాలింతలకు ప్రభుత్వం సమకూర్చుతున్న బలమైన ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రోహిణి, చైల్డ్ ప్రొడక్షన్ భారతి, గాయత్రి పరివార్ సభ్యులు అనిత ఖండిల్వాల్,అంగన్వాడి టీచర్లు అక్కిరాజు శారద, తారాబాయి, సుధారాణి , సుజాత, ఆయా రజిత,పిల్లల తల్లులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ముమ్మరంగా వాహనాలు తనిఖీ

**మణుగూరు సూర్య మేజర్ న్యూస్)–** మావోయిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మణుగూరు సిఐ ఆధ్వర్యంలో శనివారం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో మణుగూరు మండలంలోని విజయనగరం గ్రామం వద్ద మణుగూరు సిఐ సోమాసతీష్ కుమార్ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహన. తనిఖీలు చేసారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి



అనుమానిత వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వారిని విచారించి, వాహనాల సంబంధించిన డాక్యుమెంట్స్ ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పొట్టిశ్రీరాములు పేరును తొలగిస్తే ఆర్య వైశ్యుల ఆగ్రహానికి గురికాక తప్పదు

### ఆర్య వైశ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** హైదరాబాదులో ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరు మార్చితే జిల్లా ఆర్యవైశ్యుల ఆగ్రహానికి గురిగాక తప్పదని ఆర్యవైశ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధార యుగంధర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానీయుడు పొట్టి శ్రీరాములు పేరును తొలగించాలని ప్రభుత్వం అనటంపై ఆయన అభ్యంతర వ్యక్తం చేశారు. దేశానికి సేవ చేసిన మహనీయులు పేరును తొలగించాలని ఆలోచన రావడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు సేవలను గుర్తు చేసుకోవాలన్నారు. యూనివర్సిటీకి పొట్టిశ్రీరాములు పేరును తొలగించి సురవరం ప్రతాపరెడ్డి పేరుగా మార్చటాన్ని విరమించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ క్రమంలోనే ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతినేలా పొట్టి



శ్రీరాములు పేరును తొలగించే ప్రక్రియను మానుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలో ఆర్యవైశ్యులు ఆందోళన చేపడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దిశలోనే యూనివర్సిటీ కి యధావిధిగా పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల నాయకులు, అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ పసుమర్తి రామభద్రం, ఆర్యవైశ్య జిల్లా నాయకులు కక్కిరాల రామకృష్ణ, మండల నాయకులు దారా ప్రసాద్, పసుమర్తి వీరేశ్వర రావు, దారా కిషోర్,గంగిశెట్టి వెంకన్న,ధారా రాంబాబు,దొడ్డా వినోద్, దారా మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సాహిత్యంలో అభ్యుదయ పితామహుడు గురజాడ అప్పారావు

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రభాకర్ రావు

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో గురజాడ అప్పారావు 162వ జయంతి కార్యక్రమాన్ని తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ ప్రభాకర్ రావు గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభాకర్ రావు మాట్లాడుతూ మహాకవి తెలుగు జాతికి భాషా సాహిత్య రంగలో అభ్యుదయ మార్గాన్ని చూపించిన మహా మనిషి గురజాడ అప్పారావు అని, వారి రచనలు, తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన సాహిత్యకారుల్లో ఒకరని, హేతువాది, ప్రాచీన సాహిత్యంలో లోతైన పరిచయం దాకా విస్తరించిన అధ్యయనం గురజాడ అని కొనియాడారు. నాటి సమాజంలోని రుగ్మతలను తన కలం ద్వారా చైతన్యపరిచిన అభ్యుదయ సాహిత్య పితామహుడు గురజాడని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు పి వెంకటేశ్వర్లు, పి కృష్ణవేణి, డాక్టర్ బి. నాగేశ్వరావు, డాక్టర్ ఎం. వెంకటేశ్వర్ రావు, డాక్టర్ రాకేశ్ శ్రీరామ, జి శేఖర్,టి రాజు, బి సరిత , ఎస్ ఈశ్వర్, యం రాజు, డి వెంకటేశ్వర్లు పి యువ



కుమార్, పి లక్ష్మణరావు, వై సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మోడీ జన్మదినాన్ని పురష్కరించుకొని బీజేపీ సేవా కార్యక్రమాలు

### ఈనెల 17 నుండి అక్టోబర్ 2వరకు సేవా పక్వాడ

### ఈనెల 25 పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ

### దేశవ్యాప్తంగా 10 కోట్ల మేర బీజేపీ సభ్యత్వ నమోదు

### బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –** భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా ఈనెల 17 నుండి అక్టోబర్ 2వరకు సేవా పక్వాడ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, దేశంలో అన్ని ప్రాంతాల నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున రక్తదాన, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు పేర్కొన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో అయన మాట్లాడారు. ఈనెల 25 పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ పుట్టినరోజు సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ పెద్ద ఎత్తున చేపడుతున్నమని, ప్రతి మండలం, గ్రామాలలో కి వెళ్లి విస్తృతంగా సభ్యత్వ నమోదు ప్రక్రియ చేపడతున్నామని తెలిపారు. ఈ ప్రక్రియలో యువత పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, ఇప్పటికే ప్రారంభమైన మెంబర్షిప్ కార్యక్రమంలో ప్రజలు పాల్గొంటున్నారని తెలిపారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు చాలామంది రైతులు ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని, చాలా పంట పొలాలు మునిగిపోయాయని, ప్రజలకు నిలువ లేకుండా వరదలు ముంచెత్తాయని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని, రాష్ట్రంలో ఉన్న ఎన్జీవోలు పూర్తి సహకారం ప్రజలకు అందించాయని, ప్రభుత్వం మాత్రం గట్టు పైన ఉండి చూస్తూ నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించిందని వారు వాపోయారు. కొత్తగూడెం అసెంబ్లీలో ఎలాంటి ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ , పారిశ్రామిక అభివృద్ధి కానీ జరగలేదన్నారు. పాల్వంచ పట్టణంలో 800 వందల ఏం వాల్ట్ ప్లాంట్ స్థాపన ఎన్ ఎం డీ సీ ల్యాండ్ లో ఇండస్ట్రీ స్టార్ట్ చేయొచ్చునని, అలాగే కొత్తగూడెం పట్టణంలో అమృత్ పథకం కింద వచ్చిన నిధులతో ఎలాంటి అభివృద్ధి చేయకపోగా స్టేట్ గవర్నమెంట్ ఆ నిధులను పక్కదారి పట్టించడం జరిగిందని



ఆరోపించారు. అలాగే కొత్తగూడెం నియోజకవర్గంలోని సుజాతనగర్ మండలంలో ఉన్నటువంటి సింగభూపాలెం చెరువు ఆనకట్టకి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, ఆనకట్ట పై టూరిజం ప్రాజెక్టు స్టార్ట్ చేయాలని సెంట్రల్ టూరిజం మినిస్టర్ తో మాట్లాడటం జరిగిందన్నారు. పేద ప్రజలకు డబుల్ బెడ్రూం గృహాలు నిర్మించి గాలికి వదిలేశారని, అవి శిథిలావస్తకి చేరుకున్నాయని వాటి స్థలంలో కొత్త గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేసారు. అలాగే కొత్తగూడెంలో నాగేశ్వర టాకీస్ దగ్గర ఉన్నటువంటి చింతలచెరువు కుంట ఆక్రమణకు గురైందని, దానికి సంబంధించిన అధికారులపై వెంటనే చర్యలు చేపట్టి చెరువును కాపాడాలని కోరారు. అలాగే ఖమ్మం, భద్రాద్రి జిల్లాలో చాలామంది పేద ప్రజలు మైక్రోఫైనాన్స్ వల్ల ఆర్థికంగా వెనుకబడుతున్నారని, ఇబ్బందులకు గురవుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కొన్ని ప్రత్యేక రాయితీలతో కూడుకున్న నిధులు విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధిలో చాలా వెనుకబడ్డదని ఇక్కడ నాయకులు దందాలు చందాలు వసూలు చేయడంలో చాలా బిజీగా ఉన్నారని అభివృద్ధిని మాత్రం వదిలేసారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎర్రుపాలెం రైల్వే స్టేషన్లోశాతవాహన ఎక్స్ప్రెస్ హాల్టింగ్ ఇవ్వాలని కేంద్రా రైల్వే శాఖ మంత్రిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే చార్మినార్ ఎక్స్ప్రెస్ కూడా మదిరలో హాల్టింగ్ ఇవ్వాలని, మదిర ఓల్డ్ రైల్వే స్టేషన్ దగ్గర అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని వారికి విన్నవించడం జరిగినదని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ నరేంద్రబాబాబు, కో కన్వీనర్ బుడగం రవి, నరేంద్రాబాబు, క్రాంతి, జిల్లా, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి




- సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలి
- గంజాయి రవాణాను అరికట్టడంలో పోలీస్ అధికారుల తీరు ప్రశంసనీయం
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)** – ప్రతీ కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి "క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్" ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా బాధ్యతగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. శనివారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశాన్ని ఎస్పీ నిర్వహించారు. జిల్లాలో భారీ వర్షాల కారణంగా ఏర్పడిన వరదల సమయంలో, గణేష్ నవరాత్రులు, నిమజ్జన కార్యక్రమాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అంకితభావంతో అహర్నిశలు ప్రజలకు సేవలాందించిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో ఎలాంటి విపత్తునైనా ఎదుర్కోనే విధంగా నమ్మకాన్ని కలిగించారని ప్రశంసించారు. కొత్త కొత్త టెక్నాలజీలతో సైబర్ నేరగాళ్ళ అమాయక ప్రజల ఖాతాల నుండి నగదు మాయం చేస్తున్నారని, సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలకు అనునిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ వారిని అప్రమత్తం చేయాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు.గంజాయి లాంటి మత్తు పదార్ధాలను రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహారించాలని తెలిపారు. గుట్కా, మట్కా, జూదం, బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని తెలిపారు.రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసుకుని వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు.బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు



తీసుకోవాలని అన్నారు.సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని తెలిపారు. జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రదేశాలను గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ నివారణాచర్యలు చేపట్టాలని సూచించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వారి కదిలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అనంతరం గత నెలలో వర్టికల్స్ వారీగా అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన పోలీస్ అధికారులు,సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు.ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వర్,ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు, శ్రీనివాస్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు, సీఐలు,ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మనందరి బాధ్యత

## మాదకద్రవ్యాలకు ప్రజలు దూరంగా ఉండాలి : ఎస్సై జి స్వప్న



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)**– రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని చంద్రుగొండ ఎస్సై జి స్వప్న గ్రామస్తులకు సూచించారు. శనివారం చంద్రుగొండ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ అలాగే ఎస్పీ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ, పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాబృందం సభ్యులు పాటల రూపంలో రోడ్డు భద్రత గురించి, మాదకద్రవ్యాలు నిర్మూలనపై, పరిసరాల పరిశు భ్రత పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత గంజాయి, డ్రగ్స్, వంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ నిండు జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి వారి ప్రవర్తనను గుర్తించి పిల్లలకు తగు సూచనలు ఇవ్వాలని సూచించారు. అలాగే నిత్యం ఎంతోమంది మోటార్ ఫీల్డ్ లో ఉంటూ తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నారన్నారు. అలాంటివారు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ కాయితాలు, కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా వాహనాల నడిపేటప్పుడు మద్యం సేవించి వాహనాలు ఎట్టి పరిస్థితుల్లో నడపవద్దన్నారు. అలాగే ఈ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు దరిచేరకుండా ఉండాలంటే తమ ఇంటి పరిచిరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులు సోకవన్నారు. ముఖ్యంగా ఇంటి పరిసరాలు అపరిశు భ్రంగా ఉంటే దోమలు చేరి ఆ దోమలు కుట్టడం ద్వారా అనేక రకాలైన వ్యాధులు సోకి ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడతాయన్నారు. కావున ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మురళీకృష్ణ, కానిస్టేబుల్స్ హైమద్ మియా, రాంబాబు, స్వాతి కుమార్, కళాకారుల బృందం లీడర్ కాంపల్లి బాలు, కృపానంద, ముసా, నరేందర్, స్నేహ, నీలా, కుమారి, కౌసర్, గ్రామస్తులు, ఆటో డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ చేత ప్రశంసా పత్రం అందుకున్న ఎస్సై గంజి స్వప్న

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)**– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చేతుల మీదుగా శనివారం చంద్రుగొండ సబ్ ఇన్స్ స్పెక్టర్ గంజి స్వప్న ప్రశంసా పత్రం అందుకున్నారు. ఇటీవల మాదకద్రవ్యాల దుర్వినియోగంపై సమాజంలో అవగాహన కల్పించేందుకు "యాంటీ నార్కోటిక్ అవేర్నెస్ డే" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి మంచి పనికి కృషి చేశారని, అలాగే మాదకద్రవ్యాల వల్ల జరిగే ముప్పును మండల ప్రజలకు అర్థమయ్యేలా వివరించినందుకుగాను రాష్ట్ర డైరెక్టర్ సందీప్ శాండిల్య పంపిన ప్రశంసా పత్రాన్ని ఎస్పీ ఆమెకు అందజేశారు.



అలాగే ఇదే పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఎం కోటేశ్వరరావు పిసి 2823 సేవలను గుర్తించి ఎస్పీ ప్రశంసా పత్రం అందజేశారు. అంకితభావంతో విధి ధర్మాన్ని పాటించిన కోటేశ్వరరావును ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

# అన్నదానంతో వినాయకుని సాక్షాత్కారం లభిస్తుంది

## రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)**– అన్నదానం చేస్తే వినాయకుని సాక్షాత్కారం లభిస్తుందని డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గణపతి నవరాత్రి మహోత్సవాల ముగింపు నిమజ్జనం అనంతరం పాల్వంచ మార్కెట్ లోని భజన మందిరం రామాలయం వద్ద మదర్ థెరెసా యూత్ ఆధ్వర్యంలో జరిపిన నవరాత్రులు అనంతరం శనివారం అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ వినాయకునికి నవరాత్రి పూజలతో అందరికి మేలు జరుగుతుందని అన్నారు. అన్ని దానాల్లో కెల్లా అన్నదానం ఎంతో గొప్పది అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, ఉత్సవ నిర్వాహకులు చిప్ప పెద్ద సత్యం, సాంగ అశోక్, హర్షవర్ధన్, హెచ్ మధు, చిప్ప చిన్న సత్యం, జి రామకృష్ణ, శ్రీకాంత్, ధనరాజ్, పాల్గొన్నారు.

# తక్కువ ఖర్చు ఎక్కువ పోషక విలువల పై అంగన్వాడీలకు అవగాహన



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)**– పాల్వంచ ప్రాజెక్టు స్థాయిలో ప్రాజెక్టు మీటింగ్ నిర్వహించి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న ఆహారం గురించి ప్రదర్శన నిర్వహించి పోషణ మేళా కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగింది . ప్రాజెక్ట్ స్థాయిలో గ్రూప్ యాక్టివిటీస్ న్యూ కర్కులం గురించి అంగన్వాడి సెంటర్స్ లో ఎలా నిర్వహించాలో అంగన్వాడీ టీచర్స్ చేపించడం జరిగింది. పోషణ మాసం ఫుడ్ స్టాల్ నీ ఏర్పాటు చేయడం జరిగింది. పోషణ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ



కార్యక్రమంలో ప్రాజెక్ట్ సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, ఏపీఎం లు, రాంబాబు, అనురాధ , పాల్వంచ ప్రాజెక్ట్ సూపర్వైజర్స్, పోషణ అభియాన్ టీం, ఐసిపిఎస్ టీం ,టీచర్స్ పాల్గొనడం జరిగింది.

# ఈ ఏడాది చివరి నాటికి సెంట్రల్ లైటింగ్ పూర్తి కావాలి

## అధికారులతో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



మండల కేంద్రం అశ్వారావుపేటలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పర్యటించి సెంట్రల్ లైటింగ్ పనులను శనివారం పరిశీలించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో సెంట్రల్ లైటింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని జారె ఆదినారాయణ అధికారులకు సూచించారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుండి భద్రాచలం రోడ్‌లో, ఖమ్మం రోడ్‌లో, జంగారెడ్డిగూడెం రోడ్‌లో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులను జారె పరిశీలించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది చివరి నాటికి అశ్వారావుపేటలో సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తిచేయాలని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో బాపూజీ పాత్ర మరువేనిది

## – వీరనారీమణుల ఆశయ సాధన సమితి అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
తెలంగాణ ఉద్యమంలో మండల లక్ష్మణ్ బాపూజీ నిర్వహించిన పాత్ర మహా త్తరమైనదని వీర నారీ మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి కొనియాడారు. శనివారం ఆయన వర్ధంతిని పురస్కరించుకొని బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి నాంది పలికిన ముల్కీ ఉద్యమాల్లో కూడా బాపూజీ పాల్గొనడం తెలంగాణ పట్ల ఆయనకు గల అవాజ్య ప్రేమను , తెలంగాణ ఉద్యమంలో చిత్తశుద్ధిని తెలియజే స్తుందన్నారు. వీటికన్నా ముందు క్విట్ ఇండియా ఉద్యమంలో కూడా పాల్గొన్న బాపూజీ నిజంగా మహానీయుడని కొనియాడారు. వివిధ పోరాటాలలో బాపూజీ పాత్ర ప్రజలను దాస్య శృంఖ లాల నుంచి విముక్తి కల్పించడమే అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాటా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ , వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. ఝాన్సీ , కార్యదర్శి రంగి శెట్టి శ్రీలత , జిల్లా సహాయ కార్యదర్శి భవాని , అధికార ప్రతినిధి జ్యోతి పాల్గొన్నారు.

# అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణాన్ని పరిశీలించిన కమిషనర్





**సూర్య మేజర్ న్యూస్:-**
మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య శనివారం ట్రంక్ రోడ్లో నిర్మాణంలో ఉన్నటువంటి అర్బన్ హెల్త్ సెంటర్ ని సందర్శించడం జరిగినది సెంటర్ ని నిర్దేశించిన టైంలో ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్ కలిసి కోఆర్డినేషన్ తో పని చేస్తూ పూర్తి చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ని డిప్యూటీ ఇంజనీర్ ని కాంట్రాక్టర్ ని ఆదేశించారు, తదనంతరం బల్లెపల్లి లో ఉన్నటువంటి డి ఆర్ సి సి ( డ్రై రిసోర్స్ కలెక్షన్స్ సెంటర్) మెప్మా వారి సహాయంతో మహిళ సాధికారత కింద ఏర్పాటు చేయబడిన దానిని సందర్శించడం జరిగినది అక్కడ చెత్త సేకరణ ప్రాసెసింగ్ ని అడిగి తెలుసుకున్నారు ప్రతిరోజు ట్రాక్టర్లు ఆటోలు వస్తున్నాయా లేదా ప్లాస్టిక్ ఎంత సేకరిస్తున్నారు కార్డ్ బోర్డ్స్ ఎంత సేకరిస్తున్నారు పేపర్ ఎంత సేకరిస్తున్నారు మొత్తం ఎంత రెవెన్యూ జనరేట్ అవుతుంది రోజుకి ఎంత సేకరణ జరుగుతుంది అనేది అడిగి తెలుసుకున్నారు.

# రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో "రెడ్ కలర్ డే" వేడుకలు



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
స్థానిక శ్రీనగర్ రెజొనెన్స్ స్కూల్ లో విద్యార్థులకు రంగుల పట్ల అవగాహన కల్పించుటకు వారిని ఉత్సాహంగా తయారుచేయుటకు "రెడ్ కలర్ డే" ను విద్యార్థుల ఆటపాటలు కేరింతల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు ముఖ్యంగా క్యారట్, బీట్‌రూట్‌ల వంటివి మనం తీసుకునే ఆహారంలో ఎక్కువగా ఉండటం వలన మన శరీరంలోని రక్తం పెరిగి మంచి ఎరుపు రంగును కలిగి ఉంటుంది అది మంచి ఆరోగ్యానికి నిదర్శనం అని తెలియజేస్తూ, ఎరుపు రంగు ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉంచడానికి మనలో ఆధ్యాత్మిక చింతన, ధైర్యాన్ని, స్థైర్యాన్ని పెంపొందించి బలాన్ని శక్తిని స్థిరత్వాన్ని కల్గించి నిశ్చింతగా ఉండేలా చేస్తుందన్నారు. ఎరుపు రంగు ప్రేమకు, దయకు సంకేతం. ఎర్రటి వస్త్రాలు ధరించేవారు ఉత్సాహంగా, ఉల్లాసంగా, చలాకీగా కనిపిస్తారంటూ, ఎరుపు రంగును ఇష్టపడని వారు నిరుత్సాహంగా కనిపిస్తారంటూ ప్రపంచమంతా రంగులతోనే నిండి ఉంటుందని విద్యార్థులకు రంగుల పట్ల అవగాహన కల్పించుటకు రంగుల ప్రాముఖ్యతను తెలియజేయుటకు కలర్స్ డే ను నిర్వహించి రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులకు అనుభవపూర్వక జ్ఞానాన్ని అందిస్తూ "డూయింగ్ బై లెర్నింగ్" అనే బోధనా పద్ధతి ద్వారా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామంటూ అందరికి "రెడ్ కలర్ డే" శుభాకాంక్షలు తెలియజేశారు. రెడ్ డ్రస్‌లలో వచ్చి వారి ఆటపాటలతో అలరించిన విద్యార్థులను ఆశీర్వదించి సహకరించిన ఉపాధ్యాయినీలకు మరియు తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ, రెడ్ కలర్ డ్రస్‌లో విద్యార్థులు సంధ్యాసమయ సూర్యుడిలా చూడముచ్చటగా ఎంతో చలాకీగా ఉన్నారంటూ ఎరుపు రంగు ప్రాధాన్యతను తెలియజేసి "రెడ్ కలర్ డే" శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఉపాధ్యేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన యుగంధర్

## –పలు కుటుంబాలు పరామర్శ, – రాయల రాము నివాసములో తేనేటి విందు



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**
మండలంలో శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తనయుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తుమ్మల యుగంధర్ పర్యటించాడు. మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రాయల రాము నివాసం నందు జరిగిన తేనేటి విందు కార్యక్రమంలో తుమ్మల యంగేందర్ పాల్గొని, సీనియర్ నాయకుడు రాయల నరసింహారావు,రాముని మండల ంలో రాజకీయ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక రింగ్ రోడ్డు వద్ద ఉన్న మట్టమ్మ హెూటల్ ప్రొప్రైటర్ సరికొండ రమణమ్మ, కుటుంబ సభ్యుల ఆరోగ్య విషయా లను అడిగి తెలుసుకు న్నారు. అన్నారుగూ డెం గ్రామంలో ఇటివల మరణించిన గోవిందు రోశమ్మ నివాసానికి వెళ్లి ఆమె కుమారుడైన గోవింద్ శ్రీనివాసరావును పరామర్శించారు.అనంతరం లక్ష్మీపురం గ్రామంలో ఇటివల మరణించిన శీలం కృష్ణారెడ్డి దశదిన కార్యక్రమంలో పాల్గొని కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్,రాయల రాము,తుమ్మలపల్లి రమేష్,దుండేటి వీరారెడ్డి,మారెళ్ళ లక్ష్మణ్ రావు,జక్కపుడి కిషోర్, అనుములు బుద్దిసాగర్,దీవెళ కృష్ణయ్య ,సామినేని అప్పారావు,తుమ్ములు యువసేన నాయకుడు ఆళ్ల రాజా,విష్ణు, నరసింహారావు దుండేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ నీరిచ్చి రైతులను ఆదుకోండి

## – నంబూరి రామలింగేశ్వర రావు




**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 21 :**
పట్టణంలో మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో సాగర్ కాల్వకు పడిన గండ్లు వెంటనే పూడ్చాలి ఎండుతున్న పంటలకు నీరు అందించాలి ఇటీవల ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కురిసిన అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న సాగర్ కాలువ మూడు చోట్ల గండ్లు పడి వందల ఎకరాల్లో పంటలు నష్టపోయాయి కాలువకు గండ్లు పడటం వలన సత్తుపల్లి నియోజకవర్గం తల్లాడ కల్లూరు పెనుబల్లి వేంసూరు మండలాల్లో వేలాది ఎకరాలలో వేసిన వరి పంట ఎండిపోతుంది 20 రోజులు గడుస్తున్నా గండ్లు పూడ్చే పనులు నత్తనడగా నడుస్తున్నాయి. ఈ జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు వెంటనే స్పందించి సాగర్ కాలువకుపడ్డ గండ్లకు మరమ్మత్తులు చేయించి సాగర్ కాల్వ ద్వారా నీటిని విడుదల చేయించి రైతులను ఆదుకోవాలని కోరుతూ ఈరోజు కల్లూరు పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం బి జే పి పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నుండి ఆర్డీవో ఆఫీస్ వరకు నిరసన కార్యక్రమం చేపట్టి ఆర్డీవో ఆఫీసు నందు అధికారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు చావా కిరణ్,నియోజకవర్గ కన్వీనర్ భాస్కరిణి వీరంరాజు, జిల్లా కార్యదర్శిలు సుదర్శన మీశ్రా,నాయుడు రాఘవరావు, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు జొన్నలగడ్డ నరేష్,మండల ప్రధాన కార్యదర్శి పుల్లారావు,సుబ్బారావు, ఆనంగి నరసింహారావు, కిషోర్, శ్రీనివాస్, కృష్ణమాచారి, వెంకటరామిరెడ్డి, నాగేశ్వరరావు, సుందర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# జమిలి ఎన్నికలు బిజెపి కుట్రలో భాగమే

### -సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):-**

దేశ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన నిరుద్యోగం, పేదరికం, అధిక ధరలు మొదలైన సమస్యలన్నింటినీ పక్కనపెట్టి కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం లోక్ సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు కలిపి జమిలీగా ఒకేసారి ఎన్నికలు జరపాలన్నటువంటి ప్రమాదకరమైన ఆలోచన చేస్తున్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం వై.శ్రీనివాసరావు అధ్యక్షతన బోడేపూడి విజ్ఞాన కేంద్రం శాఖ మహాసభలో ఆయన మాట్లాడుతూ నిత్యావసర వస్తువులను అధిక ధరలకు కొనలేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పాలకులు చోద్యం చూస్తున్నారని చెబుతూ ప్రజల ప్రధాన సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయాల్సింది పోయి దేశంలో ప్రతిపక్ష పార్టీలు లేకుండా చేయాలన్న దుష్ట బుద్ధితో రాజ్యాంగ వ్యవస్థలన్నింటిలోకి చొరబడి ఆటంకాలు కల్పించడంతోపాటు ప్రజలలో మతోన్మాద భావనలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. సిపిఎం పార్టీ నిర్మాణం ప్రజాస్వామ్య



యుతంగా ఉంటుందని గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి మహాసభలు నిర్వహించి కొత్త కవిటీలను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో బిజెపి వ్యతిరేక కూటమిని బలపర్చాల్సి ఉందన్నారు. శాఖ మహాసభలో బీవీకే శాఖ నూతన కార్యదర్శిగా ఎస్.కె.అఫ్జల్ మియా ఎన్నికయ్యారు. మహాసభలో నాయకులు ఎం. సుబ్బారావు, ఎన్. వీరబాబు, ఎస్. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా నిలిచిన వైరా శ్రీ సాయి వాసవి భజన బృందం

### - జిల్లా కలెక్టర్ కు 14 వేల రూపాయలు చెక్కు అందించిన భజన బృందం సభ్యులు



**వైరా.సూర్యమేజర్ న్యూస్:-**

ఖమ్మంలో ఇటీవల కురిసిన వర్షాలకు వచ్చిన వరదలకు పెద్ద ఎత్తున ప్రజలకు నష్టం జరిగింది. వరద బాధితుల కోసం జిల్లా కలెక్టర్ నేను నా ఖమ్మం కోసం అనే కార్యక్రమం చేపట్టడం జరిగిందని అందులో భాగంగా వైరాలోని శ్రీ సాయి వాసవి భజన బృందం 14000 వేల రూపాయలు చెక్కును శనివారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కలిసి శ్రీ సాయి వాసవి భజన బృందం సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి భజన బృందం అధ్యక్షులు నూకల అన్నపూర్ణ, వైరా మున్సిపాలిటీ 5 వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత నందిగామ సుజాత గజ్జల మణి రాయల విజయలక్ష్మి మిట్టపల్లి సుధా సంగిశెట్టి గోమతి, వైరా గాంధీనగర్ వాస్తవ్యులు పాల్గొన్నారు.

## పసుమర్తికి తుమ్మల యుగేందర్ పరామర్శ



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 21**

పట్టణానికి చెందిన తుమ్మల కుటుంబ స భ్యులు ప్రముఖ కాం గ్రెస్ పార్టీ జిల్లా నాయ కులు పసుమర్తి చం ద్రావు ఇటీవల గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదు లో గల ప్రముఖ హాస్పిటల్ లో చికిత్స చేయించుకుని తిరిగి తన గృహానికి చేరుకున్న విషయం పాఠకులకు విధ్యుతమే అందులో భాగంగా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల తనయ తుమ్మల యుగేందర్ శనివారం చంద్రావు నివాస గృహం కల్లూరు కు వచ్చి చంద్రావు ఆరోగ్య విషయాలు గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు అందులో భాగంగా యుగేందర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలు నిరుద్యోగులుగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు వారికోసం భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని తగిన ప్రణాళికలు రూపొందించనున్నామని ఆయన తెలిపారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలలొనే పేదల కోసం సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయని యుగంధర్ అన్నారు ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చూసి ఓర్వలేక చెడు విమర్శలు చేస్తున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్కె యాకోబు అలీ ఏనుగు సత్యంబాబు మాజీ గ్రామ సర్పంచ్ ధారావత్ మోహన్ నాయక్ కె వెంకటేశ్వరరావు కుసునూరి బాల ప్రసాద్ ఎస్.కె మైబు జానీ తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపానికి గురై ఆత్మహత్య

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన గంటా రామకృష్ణ (39) గత కొంతకాలంగా మద్యానికి బానిస కాగా ది 29. 9.2024 నాడు భార్య శ్రావణి గట్టిగా మందలించడంతో మనస్తాపం చెంది పురుగుల మందు తాగగా ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించినాడు. భార్య శ్రావణి ఫిర్యాదు ఎస్సై సాయికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తల్లి ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యం - తాసిల్దార్ గంట ప్రతాప్

### - మండల స్థాయిలో పోషణ మాసం వేడుకలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పెనుబల్లి మండల స్థాయిలో పోషణ మాస కార్యక్ర మాన్ని కుప్పెనగు ంట్ల గ్రామంలో శని వారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిడిపిఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ యుక్త వయసు నుంచే బాలికలు పౌష్టికాహారం తీసుకుని రక్తహీనతకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలు ప్రతినెల ఆరోగ్య పరీక్షలు చేయించుకొని క్రమంగా పౌష్టిక ఆహారం ద్వారా బరువు పెరిగేలా చూసుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో పోషణ లోపంతో బాధపడే పిల్లలను ఆరోగ్య పరీక్షలు చేయించి మంచి ఆహారం అందించాలని అన్నారు. తాసిల్దార్ గంట ప్రతాప్ మాట్లాడుతూ కుటుంబంలో తల్లి బాధ్యత ముఖ్యమని తల్లి ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపి మోహినిస బేగం, మైబల్లి, సూపర్వైజర్స్ రాజ్యలక్ష్మి, మల్లీశ్వరి, అనురాధ, స్కూల్ ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, అంగన్వాడీలు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## సీ పీ యం పార్టీ గ్రామ కార్యదర్శి గా సోంభత్తిని ఎన్నిక

### - గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం



**కల్లూరు సూర్య రూరల్ న్యూస్ సెప్టెంబర్ 21 :**

మండల పరిది తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన సోంభత్తిని కృష్ణ సీ పీ యం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా ఎన్నుకోవడం ఏచూరి నగర్ లో జరిగినది ఈ మహాసభకు సిపిఎం జిల్లా నాయకులు మాదినేని రమేష్ శీలం సత్యనారాయణ రెడ్డి మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరావు తన్నీరు కృష్ణార్జున రావు హాజరైనారు . కృష్ణ కు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన కేజీబీవీ జట్లు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

మండల స్థాయి పాఠశాల ఆటల పోటీలు టేకులపల్లి మోడల్ స్కూల్లో నిర్వహించారు. ఈ క్రీడా పోటీలలో పెనుబల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్ 14 కబడ్డీ ఆటలో కేజీవీబీ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. అలాగే అండర్ 14 కోకో క్రీడలో ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సిహెచ్ వెంకటరమణ, పిఈటి కృష్ణ కుమారి లు ఇరుజట్ల క్రీడాకారులను అభినందించారు.

## అంగన్వాడీ కేంద్రంలో తల్లులకు అవగాహన సదస్సు ఏర్పాటు



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 21 :**

మండల పరిది పేరువంచ సెక్టార్ పరిధిలో ని ఖాన్ ఖాన్ పేట 2 అంగన్వాడీ కేంద్రం నందు లబ్దిదారులకు పోషకాహారం ప్రాముఖ్యత గర్భిణీ లు తీసుకోవలసిన జాగ్రత్తలు, అంగన్వాడీ కేంద్రం లో నిర్వహించే పూర్వ ప్రాథమిక గురించి తల్లులకు అవగాహనా కల్పించడం జరిగింది.అదేవిధంగా యన్ హెచ్ డే 2, పోషణ ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఐ సి డి యస్ సూపర్వైజర్ భవాని, ఏ యన్ యం లు అంగన్వాడీ టీచర్ జహీదా బేగం, స్కూల్ టీచర్స్, ఆశ కార్యకర్త పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

## చైతన్య స్కూల్ మామిళ్లగూడెం బ్రాంచ్‌లో "స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్" - హెల్దీ ఇండియా కార్యక్రమం






**సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థుల ఆరోగ్యం మరియు శ్రేయస్సును పెంపొందించడానికి శ్రీ చైతన్య స్కూల్, మామిళ్లగూడెం బ్రాంచ్ లో విద్యార్థుల కోసం "ఐ కాంప్ను" విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం "స్మార్ట్ లివి ంగ్ ప్రోగ్రామ్ –హెల్దీ ఇండియా అనే విస్తృత అంశంలో భాగంగా నిర్వహించ బడింది. ఇది విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్స హించడం మరియు నివారణ ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. విద్యార్థులకు సమగ్ర కంటి పరీక్షలు మరి యు సలహాలు అందించబడ్డాయి. కంటి ఆరోగ్యం గురించి అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, విద్యార్థుల ఆరోగ్య సంరక్షణలో స్కూల్ యాజమాన్యం తీసుకుంటున్న చొరవని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య ఏజీఎం చేతన్ , హై స్కూల్ కోఆర్డినేటర్ కృష్ణారావు ,ప్రిన్సిపల్ నీరజ, డీన్ సైదు బాబు,ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులు దంతాల సేవలు అభినందనీయం

### – చెన్నూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గ్రామ ప్రజలు చేయూత



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 21 :** మండల పరిధిలోని చెన్నూరు ప్రభుత్వ పాఠశాలలోని 50 మంది విద్యార్థినీ విద్యార్థులకు శనివారము జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో (పి టి యం) చెన్నూరు గ్రామ ప్రజలు టై, బెల్ట్, ఫోటో ఐడెంటిటీ కార్డు షూ లు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దంతాల సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా టై బెల్ట్ ఐడెంటి కార్డు షూ ధరించి పాఠశాలకు రావాలని ఆకాంక్షతో గ్రామస్తులతో మాట్లాడి వారికి తెలియజేసిన వేణు వెంటనే శనివారం సుమారు రూ ,22 వేల విలువ గల వస్తువులు ఈరోజు జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థులకు వారు అందించడం జరిగింది ముఖ్యంగా గ్రామస్తులు కొడిశాన వెంకటేశ్వరరావు (బాబూరావు), పసుమర్తి మోహన్రావు, మాదల వంశీ, కొడవటి వేంకటేశ్వర రావు,(కే వి ఆర్) తిప్పనేని చిన్న కోటేశ్వరరావు, చెన్నూరు గ్రామపంచాయతీ గత సెక్రటరీ నాగ శేషారెడ్డి , మాదల గోపాలరావు, నడిపల్లి రాజేష్, కాకర్ల రామకృష్ణ, లు స్పందించి పైన తెలిపిన వస్తువులు విద్యార్థులకు అందించడం జరిగిందని తెలియజేస్తూ వారందరికీ పేరు పేరు నా ధన్యవాదాలు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో కూడా పాఠశాలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు ప్రాథమిక పాఠశాల ఏపీసీ అధ్యక్షులు గంతోటి సునీత, పాఠశాల ఉపాధ్యాయులు గగులో సీతారాం ఇతర గ్రామ ప్రజలు విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టుల పోరాటాలు మరువలేనివి

### –ప్రజలపై భారాలు మోపుతున్న ప్రభుత్వాలు, –చలమాల విట్టల్ రావు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

సామాన్య ప్రజలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారాలు మోపుతున్నాయని సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు అన్నారు. పెనుబల్లి మండలంలో శాఖ మహాసభలు లంకపల్లి గ్రామంలో పోతిని కొర్రయ్య అధ్యక్షతన సుందరయ్య నగర్ శాఖా మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో కమ్యూనిస్టులు ప్రాణత్యాగం మరిచిపోలేనిదన్నారు. నిజాం పాలన అంతం కావాలని తెలంగాణ ప్రాంతం నుంచి తరిమికొట్టాలని 1946 నుండి 51 వరకు సాయిధ తెలంగాణ పోరాటం జరిగిందని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాలు పోరాటం చేసి ప్రాణ త్యాగాలతో వీర తెలంగాణ సాధించుకున్నామని తెలిపారు. దొడ్డి కొమరయ్య, చిట్యాల ఐలమ్మ,మల్లు స్వరాజ్యం, మరెందరో ప్రాణ త్యాగాలతో తెలంగాణ వచ్చిందన్నారు. సుందరయ్య కాలనీ శాఖ కార్యదర్శిగా కోతిని బుచ్చయ్య ఏకగ్రీవంగా నియమితులైయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు చిరంజీవి, ఐద్వా మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గుడిమెట్ల బాబు, సరసమ్మ, భద్రం కృష్ణవేణి, లక్ష్మయ్య, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేలల అనుకూలత గురించి ఎటువంటి చర్చ జరగలేదు

### –జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి మధుసూదన్

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

ఆయిల్ పామ్ సాగుకు అనుకూలత గురించి సత్తుపల్లి మండలం నారాయణపురంలోని ఆయిల్ పామ్ తోటల సందర్శనలో ఎటువంటి చర్చ జరగలేదని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి మధు సూదన్ తెలిపారు. సత్తుపల్లి మండలం నారాయణపురం లోని ఆయిల్ పామ్ తోటల రైతులతో రోగం ఆశించిన ఆయిల్ ఫామ్ తోటలను రాష్ట్ర ఆయిల్ పామ్ కన్సల్టెంట్, రిటైర్డ్ సీనియర్ సైంటిస్ట్ బి.నరసింహారావు, ఖమ్మం జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్, ఆయిల్ ఫెడ్ జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, డివిజనల్ మేనేజర్ బాలకృష్ణ, ఫీల్డ్ అధికారులు, స్థానిక ఆయిల్ పంప్ రైతులు నారాయణపురం లోని శిలపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, స్వర్ణలత తోటలను పరిశీలించి రోగం సోకిన భాగాలను తీసి తగు నివారణ చర్యలు పాటించి పరిరక్షించుకోవాల్సిన పద్ధతులపై మాత్రమే ప్రయోగాత్మకంగా చూపించి నష్ట నివారణ చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడం జరిగిందని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు నేలల అనుకూలత గురించి ఈ సందర్శనల్లో ఎటువంటి చర్చ జరగలేదని పేర్కొన్నారు.

## ఈనెల 28న జాబ్ మేళా నిర్వహణ

### – జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

ఖమ్మం జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతకు ఎంట్రీ లెవల్ కెరీర్ అవకాశాన్ని అందించడానికి అనేక ప్రసిద్ధ దేశీయ, ఎం.ఎన్.సి. యజమానులు, బ్యాంకింగ్ సేవలు ముందుకు వచ్చాయని, ఇందులో భాగంగా సెప్టెంబర్ 28న స్థానిక ఎస్.ఆర్. అండ్ బి.జీ.ఎన్.ఆర్. డిగ్రీ కళాశాలలో నిరుద్యోగ యువతకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధికల్పన అధికారిణి ఎన్. మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో శ్రీమంతాలు



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 21 :** మండల పరిధిలోని చంద్రుపట్ల ప్రాజెక్ట్ సెక్టార్ పరిధిలో వెన్న వల్లి గామ పంచాయతీ కార్యాలయ లో పోషణ మాసం కార్యక్రమం అంగ రంగ వైభవంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఏసీడీపివో రత్తమ్మ మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలని అందరూ కూడా ఆరోగ్య వంతులుగా ఉండాలని సూచించారు అదేవిధంగా శనివారం చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తీవ్రలో పోషణ పిల్లల్ని 20 మందిని వైద్యులు సాకేత్ వైద్యురాలు తబస్సును పిల్లల్ని ఆరిక పరీక్షలు చేసి వారికి ఎన్ ఆర్ సి కి రిఫర్ చేసి మందులు ఇవ్వడం జరిగినది అందులో బాగంగా గర్భిణీలకు శ్రీమంతాలు అక్షరాభ్యాసాలు అన్నప్రాషన్లు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సుజాత పెద్దకోరుకొండి సబ్ సెంటర్ ఏఎన్ఎం కృష్ణవేణి టీచర్లు ఝాన్సీ కమల ఆశాలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి..

### –అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్..



**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్....**

ప్రజారోగ్యం పట్ల అప్రమత్తంగా ఉంటూ విధులు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, కూసుమంచి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించిన అదనపు కలెక్టర్, విధులకు వైద్యులు, సిబ్బంది సకాలంలో హాజరు కావాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. మండలంలో గర్భిణీ స్త్రీల ఏఎన్సీ రిజిస్ట్రేషన్, ఎన్.సి.డి సర్వే నిర్వహణ, ఫీవర్ సర్వే నిర్వహణ, వైరల్ జ్వరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, తదితర అంశాలను ఆరా తీసిన పలు సూచనలు జారీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా వైద్య అధికారులు, డాక్టర్ కిషోర్ వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.


సౌత్ ఇండియా షాపింగ్ మాల్ సకుటుంబ సమేతంగా అందర్నీ ఆత్మీయంగా ఆహ్వానిస్తోంది
షోరూం ప్రారంభకులు
Sri. Kunamneni Sambasiva Rao garu
Member of the Telangana Legislative Assembly, Kothagudem
కొత్తగూడెంలో
సరికొత్త షాపింగ్ ప్రపంచం...
ఉ॥ గం. 10.30 లకు
నేడే
గొప్ప ప్రారంభం
ప్రారంభోత్సవ ఆఫర్
కాస్ట్ to కాస్ట్ సేల్
అన్ని రకాల వస్త్రాలపై
CELEBRITY GUESTS
ప్రముఖ సినీనటి (డీజే టిల్లు ఫేమ్) కుమారి నేహా శెట్టి గారు
ప్రముఖ సినీనటి (మంగళవారం ఫేమ్) కుమారి పాయల్ రాజ్‌పుత్ గార్లచే
కొత్తగూడెం వస్త్ర చరిత్రలో కనీవినీ ఎరుగని
తక్కువ ధరలు
అబ్బురపరిచే డిజైన్లు అంతర్జాతీయ ఫ్యాషన్స్
లక్షల వెరైటీలు
కేవలం 150 రూ. నుండి మొదలు
ముఖ్య అతిథులు
Smt. Seetha Laxmi
Muncipal Chairperson, Kothagudem
Sri. K Chandrashekar Rao
Ex ZP Chairperson
Smt. Badavath Shanthi
Ex MPP, Chunchupalli
Smt. Badavath Suguna
Ex Sarpanch, NK Nagar
Sri. Banoth Govindu
Ex Sarpanch, Vidyanagar
SOUTH INDIA shopping mall
1800 570 0999 CALL US
Shop Online 24x7 @ www.SISMO.in | Follow us on: SouthIndiaShoppingMalls SouthIndiaShopping
విద్యా నగర్ కాలనీ, కొత్తగూడెం

# సింగభూపాలెం అభివృద్ధికి తోడ్పడునందిస్తా

## -కరకట్ట పటిష్టతకు ప్రభుత్వం వెంటనే పనులు ప్రారంభించాలి...

## - సెంట్రల్ టూరిజం మినిస్టర్ తో మాట్లాడతా.., -ఖమ్మం బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు...





**సుజాతనగర్, సెప్టెంబర్ 21:సూర్య (మేజర్ న్యూస్):** సింగభూపాలెం అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ఖమ్మం బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. శనివారం సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువు కరకట్టను ఆయన పరిశీలించి పై ఇరిగేషన్ అధికారులతో ఫోన్లో మాట్లాడి అక్కడే ఉన్న సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. సింగ భూపాలెం చెరువు పర్యాటక అభివృద్ధికి అవకాశాలు పుష్కలంగా ఉన్నా యని , ఇది కొత్తగూడెం పట్టణానికి చేరువలో ఉందన్నారు. చెరువు శిఖం భూమి 1248 ఎకరాల్లో విస్తరించి, సువిశాలంగా , ప్రకృతి అందంతో తులతూగుతుందని, 2500 ఎకరాల ఆయకట్టుతో చెరువు గ్రీనరీగా ఉందని, చెరువు అభివృద్ధికి నా వంతు తోడ్పాటు అందిస్తానని అన్నారు. సెంట్రల్ టూరిజం మినిస్టర్ తో మాట్లాడి తెలంగాణ ప్రభుత్వ సమన్వయంతో ముందుకు పోతానని అన్నారు. చెరువు కట్ట వద్ద పనులను పరిశీలించానని, కొన్ని లేయర్లు దెబ్బతిన్నా యని, కరకట్ట ప్రతిష్టకు తెలంగాణ ప్రభుత్వం పనులను వెంటనే ప్రారంభించాలని అన్నారు. చెరువు కట్ట పటిష్టంగా ఉంటే టూరిజంగా అభివృద్ధికి ఈ ప్రాంతం ఎంతో అనువుగా ఉంటుంద న్నారు. అనంతరం మండల లోని వివిధ గ్రామాలలో పర్యటించి తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట కొత్తగూడెం అసెంబ్లీ కన్వీనర్ టి నరేంద్రబాబు, పార్లమెంట్ కో కన్వీనర్ బుదగం రవి, జిల్లా రపు శ్రీను,మండల అధ్యక్షుడు భూక్యా రాజేష్ నాయక్, గుగులోతు రమేష్ బాబు, కొల్లి నరేంద్రబాబు, బొడ్డు బుజ్జి, లక్ష్మీనారాయణ రెడ్డి, రాందాస్, మాన్సింగ్, హనుమ, భద్రు, శంకర్ యాదవ్, కూరపాటి రామారావు, సంగు రాజేష్, క్రాంతికుమార్, అనిల్, హేమంత్, మౌనీత్, శ్రీకాంత్, వెంకన్న, రాంబాబు పాల్గొన్నారు.

# ఈనెల 23న బ్లాక్ డేను జయప్రదం చేయండి

## -అఖిలపక్ష కార్మిక రైతు సంఘాల నాయకుల పిలుపు



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక విధానా లకు వ్యతిరేకంగా కిసాన్ సంయుక్త మోర్చా ఎస్.కే .యం ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 23న దేశవ్యాప్త బ్లాక్ డే ను జయప్రదం చేయాలని అఖిలపక్ష కార్మిక, రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. మంచికంటి భవన్ నందు అఖిల పక్ష కార్మిక, రైతు సంఘాల సంయుక్త సమావేశం ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఎండి వై పాషా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అఖిలపక్ష కార్మిక సంఘాల రైతు సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ మోడీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గళం ఇప్పాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉందన్నారు. రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలతో పాటు కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలన్నారు. రద్దు చేసే వరకు తమ పోరాటం ఆగబోదని వారు స్పష్టం చేశారు. రైతు సంఘాలతో జరిగిన చర్చలలో కనీస ధరను ప్రకటిస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు ఎందుకు ప్రకటించలేదో సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రధానిపై ఉందన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా దేశంలోని అన్ని జిల్లా కేంద్రాలలో నల్ల జండాలతో నిరసన తెలియజేస్తూ బ్లాక్ డేను నిర్వహిస్తున్నారని ఖమ్మంలో కూడా ఈనెల 23వ తేదీన బ్లాక్ డే నిర్వహించనున్నట్లు వారు ఈ సందర్భంగా వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గాదె లక్ష్మీనారాయణ, తోట రామాంజనేయులు ,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి రామయ్య ,వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు మక్కా శేఖర్ గౌడ్, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివరామకృష్ణ ఉపాధ్యక్షులు పేరబోయిన మోహన్ రావు, ఐఎన్టీయూసీ నాయకులు పాల్వంచ కృష్ణ, షేక్ అఫజల్ సీఐటీయూ జిల్లా నాయకులు నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాకాసి తండా వాసులకు అండగా నిలుద్దాం

## -85 కుటుంబాలకు గూంజ్ ఎయిడ్ సంస్థ ఆధ్వర్యంలో కిట్ల పంపిణీ

## -సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా లో వరద ముంపుకు 85 కుటుంబాలకు గూంజ్ సంస్థ సహకారంతో ఎయిడ్ సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసరాలు, దుప్పట్లు, పౌష్టికాహార పదార్థాలు, చాపలు ఇతరాలు కల్గిన 2900 రూపాయలు విలువ కిట్స్ ను పంపిణీ చెయ్యడం జరిగింది.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సర్వం కోల్పోయి నిరాశ్రయులైన బాధితులకు అండగా నిలబడాలని అన్ని రకాల నిత్యావసర సరుకులు సుమారు 2900 రూపాయల విలువ కలిగిన కిట్స్ 85 కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగింది.మునిపన్నడు లేని విధంగా గ్రామం మొత్తం ముంపు గురైడం చాలా బాధాకరమని వీరికి భవిష్యత్తులో కూడా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాద్ రావు భరోసా ఇచ్చారు. అదేవిధంగా గూంజ్ సంస్థ ప్రతినిధి వారం రోజుల క్రితమే గ్రామాన్ని సందర్శించి పూర్తి వివరాలు తోటి వారికి అవసరమైన కిట్లు తయారు చేసి తీసుకు వచ్చినట్లు తెలిపారు. ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు మాట్లాడుతూ.. వరదల వలన ఎన్నడూ చూడని విపత్తు జరిగిందని, ప్రజలు సమస్తం కోల్పోయారని,సర్వస్వం కోల్పోయి నష్టపోయారని వారికి కూడా మా వంతు చేయూతను అందిస్తున్నామని తెలిపారు. అలాగే గూంజ్ సంస్థ బాధ్యులు తిరుపతి రావు బాధితుల సమస్యలు తెలుసుకుని తప్పకుండా మీకు తోడుగా ఉంటామని తెలియజేశారు.ప్రకృతి విపత్తు సమయాలలో ఎల్లప్పుడూ ఎయిడ్ గూంజ్ సంస్థ అందుబాటులో వుంటుందని, అలాగే సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందు వరసలో వుండి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు,గూంజ్ సంస్థ ప్రతినిధి తిరుపతి రావు, కోఆర్డినేటర్ కె శ్రీనివాస్,రాజేష్, టీం సభ్యులు రాందాస్, రవీంద్ర, కుటుంబ రావు, భాస్కర్, స్థానికులు పాల్గొన్నారులబ్ధి దారులు ఎయిడ్ మరియు గూంజ్ సంస్థ లకు ధన్యవాదాలు తెలిపారు.

# తప్పుల తడకగా ఓటర్ లిస్టు

## - సరిచేయాలని గ్రామస్తుల డిమాండ్.

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

కామేపల్లి మండల పరిధిలోని ముచ్చర్ల గ్రామంలో స్థానిక ఎన్నికల నిమిత్తం ప్రసరించిన ఓటర్ల ముసాయిదా లో తప్పులు తడకగా ప్రకటన చేయడం జరిగింది ఈ ఓటర్ లిస్టులో ఒక వార్డులో నివాసం ఉన్న ఓటరి ఓటు మరో వార్డులో నమోదు కావడం, అలాగే బయట గ్రామ పంచాయతీలు బయట మండలాల్లోని ఓటర్ల ముచ్చర్ల గ్రామపంచాయతీ బూత్ నెంబర్ 234,235 లలో నమోదయినాయి బయట మండలాల్లోని నివాసులైన పలు పేర్లను వెంటనే మార్పు చేసి, అన్ని వార్డుల్లో పక్కాగా ఐయా వార్డు ఓటర్స్ తో వార్డులలో నమోదు చేయాలని, స్థానిక ఎంపీడీవో, ఎమ్మార్వో గార్లు తక్షణమే విచారించి ఎలాంటి లోపాలు లేకుండా ఓటర్ లిస్టు తయారు చేయాలని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి డిమాండ్ చేశారు లేనియెడల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, గాదె రాంబాబు, సిరిపురపు రవి, దాసరి శ్రీనుకోలా వెంకటేశ్వర్లు, ఎస్ కె దస్తగిరి, కనకపుడి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు



# పల్లె ప్రగతి పై క్షేత్రస్థాయి పరిశీలన



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** మండలంలోని ఎర్రగడ్డ గ్రామంలో శనివారం పలు అభివృద్ధి పనులను మండల ఎంపీడీఓ షేక్ సిలార్ సాహెబ్. గ్రామంలో కాలినడకన పర్యటన.. అణువణువూ పరిశీలన.. అలుపన్నదే లేదు.. కనిపించిన ప్రతి ఒక్కరికీ ఆత్మీయ పలుకరింపు.. వారి సమస్యలన్నీ సావధానంగా విని, ఇంటికి పెద్దదిక్కుగా సలహాలు ఇవ్వటం.. అవసరమైన సాయం చేస్తానని భరోసా ఇవ్వడం.. అపరిశు భ్రత కనిపించిన చోట్ల అధికారులపై ఆగ్రహం.. గ్రామంలోని వైకుంఠధామాన్ని, డంపింగ్యార్డులో తడిపొడి చెత్త వేరుచేసి వాటిని పరిశీలించారు. అవెన్యూ ప్లాంటేషన్, పల్లె ప్రకృతి వనాలు, వర్మీ కంపోస్ట్ షెడ్ లను పరిశీలించారు. డంపింగ్ యార్డుల పనులను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా మురుగు కాలువల్లో, వాటర్ ట్యాంక్ లో బ్లీచింగ్ చల్లాలని తెలిపారు. దోమలు రాకుండా గడ్డి, పిచ్చి మొక్కలపై గడ్డి మందు మందును పిచికారీ చేయాలని సూచించారు. కార్యదర్శులు సమయంపాలన పాటిస్తూ గ్రామాల్లో సమస్యలు తలెత్త కుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు అనంతరం గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో వంటగది ఆహారాన్ని పరిశీలించి పాఠశాలలో జరుగుతున్న క్రీడలను పరిశీలించి విద్యార్థులను ప్రోత్సహించారు అనంతరం గ్రామంలో నిర్వహించిన హెల్త్ క్యాంపులు సందర్శించి వైద్య సేవలపై ఆరదిశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవి వైద్య ఆరోగ్య సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వరద బాధితులు కాలనీ వాసులుకు చీరలు , రైస్ బ్యాగులు పంపిణి





**ఖమ్మం :సూర్య మేజర్ న్యూస్**

కవిరాజనగర్ 11వ డివిజన్ రోడ్ నెంబర్ 14 ,15, లో వరద బాధితుల కు బండివిజయ ప్రజా ప్రనిది ధ్వరా సమక్షంలో మహిళా వరద బాధితులు కాలనీ వాసులు కు చీరలు , రైస్ బ్యాగులు పంపిణి చేసారు . ఈ కార్యక్రమం లో జిల్లా ప్రజా ప్రతి నిది కేసరీ పద్మజా రెడ్డి , ప్రముఖ మహిళా మండవు విజయ లక్ష్మి , అవాడి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు కే స్ నాయుడు మరియు కాలనీ మహిళ , సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# మున్నేరు వరద బాధితులకు కార్పొరేటర్ మాటేటి నాగేశ్వరరావు చీరల పంపిణీ







**ఖమ్మం సెప్టెంబర్ 21:-**

స్థానిక మంచి కంటి నగర్ బొక్కల గడ్డ ప్రాంతంలో 47వ డివిజన్ లో మాటేటి అరుణా నాగేశ్వరరావు గారి ఆధ్వర్యంలో సుమారు 3000 మంది మహిళలకు చీరల పంపిణీ చేయడం జరిగింది. సందర్భంగా కార్పొరేటర్ మాటేటి అరుణా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇంటి ంటికి తిరిగి పంపిణీ చేయడం జరిగింది సర్వస్వం కోల్పోయిన మా డివిజన్ ప్రజలకు మా డివిజన్ ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటానని అన్నారు ఏ కష్టం వచ్చినా రాత్రం కప్పగలనకా ఏ కష్టం వచ్చినా ఈ కార్యక్రమంలో ఈ టిఆర్ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్ కుమార్ డివిజన్ అధ్యక్షులు చిన్నం మల్లేశం మాటేటి రాకేష్ సైదులు యాదగిరి దయాకర్ చిట్యాల శివరాం షరీఫ్ పాషా శ్రీకాంత్ శివ గుంజా వెంకటేష్ వీర నజీర్ ఉమ్మినేని శ్రీను ఖాసిం పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ను తరలించాలని ధర్నా

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




డంపింగ్ యార్డ్ ను వెంటనే తరలించాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం నగరంలోని బీసీ కాలనీ వాసులు ధర్నా కు దిగారు. డంపింగ్ యార్డ్ నుండి వస్తున్న దుర్వాసన వలన అనేకమంది శ్వాసకోశ , డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధిల బారిన పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు... గత ఎలక్షన్ ల సమయంలో డంపింగ్ యార్డ్ తరలిస్తామని హామీ ఇచ్చి మరిచారని, ఇప్పటికైనా ముగ్గురు మంత్రులు చొరవ తీసుకోవాలని కోరారు డంపింగ్ యార్డ్ ను తరలించాలని కాలనీ ప్రజలు రాపర్తి నగర్ బైపాస్ రోడ్ నందు కొవ్వొతులతో ర్యాలీ గా వచ్చి నిరసన వ్యక్తం చేసారు కొద్దిసేపు ట్రాఫిక్ కు అంతరాయం జరిగింది. ఈ కార్యక్రమం లో బోడ వీరన్న,కనకల బాబు,సోమయ్య.వెంకట్ చారీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ప్రవేట్కు దీటుగా విద్య బోధన

## -విద్యతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

## -ఎంపీడీవో.ఎం.యర్రయ్య

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



విద్యతోనే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు.మండలం లోని మంగాపురం తండా లో శనివారం జరిగిన పేరెంట్స్ కమిటి సమావేశంలో ఆయన మాట్లాడు తూ...ప్రభుత్వం విద్య కు పెద్ద పీట వేస్తుందని అన్నారు. ప్రభుత్వ విద్య ను బలపేతం చేసేందుకు అవసరమైన సౌకార్యలు కల్పింస్తుందని అన్నారు. ప్రవేట్ కు దీటుగా బోధన చేస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. అదే విధంగా విద్యార్థుల పై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.పాఠశాల అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన అంశాల పై చర్చించి ఏకగ్రీవ తీర్మానం చేశారు.టై.బెల్ట్ లు విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా పేరెంట్స్కు ఆటల,పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శివ,పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు. ఎన్.ఆనందరావు, వెంగళరావు, ఉపేందర్ పాల్గొన్నారు.

# రైతు నాయకులు ఎన్ఎస్పి కార్యాలయం వద్ద ధర్నా

## -ఎన్ఎస్పి ఏఈకి వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

## -సాగర్ నీటిని వెంటనే విడుదల చేస్తామని చెబుతున్న ఏఈ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

సాగర్ జలాలకు తక్షణమే నీరు విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం సిపిఐ(ఎం) మండల కమిటీ,తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం నుండి నాయకులు రైతులు భారీ ప్రదర్శనగా బయలుదేరి నినాదాలు చేసుకుంటూ ఎన్ఎస్పీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు,మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి మాట్లాడుతూ...భారీ వర్షాలు,వరదలతో సాగర్ కెనాల్కు గండ్లు పడి 22 రోజులు గడుస్తున్న మరమ్మతులు చేపట్టడంలో స్థానిక మంత్రులు, అధికారులు ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. ఇప్పటికే భారీ వర్షాలు,వరదలతో పంటలు కొట్టుకుపోయి, ఇసుక మేట వేసి కోతకు గురై తీవ్ర నష్టం వాటిల్లిన రైతన్నలకు ప్రస్తుతం ప్రభుత్వ సమర్థత అధికారుల నిర్లక్ష్యం వల్ల వేసిన పంటలకు సాగునీరందక నెర్రలు బాసి నిలువున ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పటికే చాలామంది రైతులకు రైతు రుణమాఫీ రాక,రైతు భరోసా అందక అవస్థలు పడుతున్న నేపథ్యంలో వరదలతో పంటలు దెబ్బతినడం మిగిలిన పంటలకు నీళ్లు అందక ఎండిపోవడం రైతన్నలను తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నాయన్నారు. నష్టపోయిన రైతన్నలకు తక్షణమే పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వరదల్లో కొట్టుకుపోయిన పంటలకు ఎకరానికి 25 వేల రూపాయలు,ఇసుక మేత వేసి కోతకు గురైన పంటలకు 50 వేల రూపాయల పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.




అనంతరం ఎన్ఎస్పి ఏఈ కి సమస్యలతో కూడిన వినతిపత్రం



అందించారు. స్పందించిన ఏఈ మాట్లాడుతూ...శనివారం నుండి సాగర్ జలాలు విడుదలకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు రచ్చ నరసింహారావు, పార్టీ నాయకులు ఏటుకూరి రామారావు,దుగ్గి వెంకటేశ్వర్లు,కట్టెకోల వెంకటేశ్వర్లు,పగిడికత్తుల నాగేశ్వరరావు,మండడపు మురళీకృష్ణ,శీలం అప్పారావు, తిరుపతిరావు, సిరికొండ నాగేశ్వరరావు,ఎలమద్ది లెనిన్ పాల్గొన్నారు.

# ఏపూరి శ్రీనివాసరావు ఆశయాలు సాధిద్దాం..

## -సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):-**



ఖమ్మం త్రీటౌన్ ప్రాంతంలో సుభాష్ చంద్రబోస్ బొమ్మ ఏరియాలో సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన సిపిఎం పార్టీ సీనియర్ కామ్రేడ్ ఏపూరి శ్రీనివాసరావు అనారోగ్యంతో మృతి చెందారు. వారి ఇంటి వద్ద వారి భౌతికయంపై సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ సిపిఎం జెండా కప్పి, పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సంతాప సభలో వారు మాట్లాడుతూ ఏపూరి శ్రీనివాసరావు అమ్మగారు వనమాలి గారు కమ్యూనిస్టు ఉద్యమం కోసం, సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాడారని, పోలీస్ నిర్బంధాలను కూడా అధిగమించారని, మున్సిపల్ కౌన్సిలర్ గా 1967 ఎన్నికల్లో సిపిఎం పార్టీ తరఫున గెలిచారని, వారి కుమారులు ఏపూరి శ్రీనివాసరావు, ఏపూరి బాబురావు బాల సంఘం పెట్టి అప్పటినుండి కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేశారని, ఏపూరి నారాయణమ్మ మహిళా సంఘంలో చురుగ్గా పనిచేశారని, వారి కుటుంబం సిపిఎం పార్టీతో మమేకమై ఉందని, ఏపూరి శ్రీనివాసరావు మరణం వారి కుటుంబానికి, పార్టీకి తీరని లోటు అని, వారి ఆశయ సాధన కోసం కృషి చేయడమే నిజమైన నివాళి అని అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, 31 వ వార్డు డివిజన్ కార్పొరేటర్ యర్రా గోపి, బండారు యాకయ్య, ఎస్.కె బాబు, యర్రా మల్లికార్జున్, యర్రా రంజిత్, ఎస్.కె మస్తాన్, యర్రా నగేష్, డి.శంకర్, ఏపూరి శ్రీనివాస్ రావు కుటుంబ సభ్యులు అన్నగారు ఏపూరి బాబురావు, సుబ్బారావు, నరసింహారావు, శోభ, రాధిక తదితరులు నివాళులర్పించారు.

## నాబార్డు ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

### సందర్శించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ








**అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)–** నాబార్డు సహకారంతో మండల పరిధిలోని వంల్లాంుుగూడెం, పండువారిగూడెం. దిబ్బగూడెం. రామన్నగూడెం తదితర గ్రామాలలో పకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని పరిశీలించారు. ఈ నేపధ్యంలో శనివారం పలువురు రైతులు సాగు చేస్తున్న కొన్నిరకాల పంటలను పరిశీలించిన అనంతరం కెమికల్స్ ఉపయోగించకుండా పకృతి ఆధారంగా వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు సాధించటానికి 14 రకాల జీవ రసాయనాలను ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను నాబార్డ్ ప్రతినిధులు రైతులకు వివరించారు. అలాగే అక్కడ నెలకొల్పబడే జీవనరుల కేంద్రం అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేను ఈ సందర్బంగా వారు కోరారు. అనంతరం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ నియోజకవర్గ రైతుల అభివృద్ధి కోసం భవిష్యత్తులో కెమికల్స్ లేకుండా ప్రకృతి వ్యవసాయ అభివృద్ధికి తప్పకుండా అవసరమైన వసతులతో పాటు తోడ్పాటు అందిస్తానని నాణ్యమైన ఉత్పత్తులను అందించి వ్యవసాయ అభివృద్ధికి నాబార్డు సంస్థ కృషి చేసి రైతుల మన్ననలు పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు, తుమ్మా రాంబాబు, జూపల్లి ప్రమోద్, రైతులు, నాబార్డ్ డిఎం సంపత్ కుమార్, ఏవో శివ కృష్ణ, ఏఈఓ షాకీర భాను, సాయి, సెక్రటరీ శ్రీకాంత్, సతీష్ కుమార్, కొర్రి మల్లయ్య, దారా ప్రసాద్, పి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి – ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**బూర్గంపాడు సూర్య( మేజర్ న్యూస్)–** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న 63 లక్షల మంది స్వయం సహాయక సంఘ మహిళలను కోటీశ్వరులుగా తయారు చేయాలనే దృఢ సంకల్పంతో మహిళా శక్తి పథకాన్ని ప్రవేశపెట్టామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం మండల సమాఖ్య కార్యాలయం లో ఏర్పాటు చేసిన మహిళా శక్తి కుట్టు కేంద్రంలో టైలరింగ్ హబ్ బల్క్ కటింగ్ మిషన్ గుండీలు కుట్టే మిషన్ కాజాలు కుట్టే మిషని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పడ్డ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఎన్నికల హామీ ప్రకారం 6 గ్యారంటీలను నూరు శాతం అమలు చేసున్నామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు వరికూటి మమత, కోశాధికారి ధనలక్ష్మి, తహసీల్దార్ ముజాహిద్ ఎంపీడీవో జమలారెడ్డి మడిపల్లి నాగార్జున, ఎంపీ ఓ సునీల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛత– హీ –సేవ కార్యక్రమం



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–**స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛత –హీ–సేవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్త, పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం సుభాష్ నగర్ జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కళాశాల విద్యార్థులు మరియు స్కూలు విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ టి ప్రభాకర్ రావు ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ ఎం ఉమా శంకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి. కృష్ణవేణి, జి శేఖర్, టి రాజు, బి సరిత. డి వెంకటేశ్వర్లు పి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



### కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి అండగా ఉంటుంది

### మహిళలను గృహ జ్యోతి గురించి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే

### ప్రతి నియోజకవర్గానికి 3500 వందల ఇందిరమ్మ ఇల్లులు

**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలో భూపాలపట్నం గ్రామపంచాయతీలో నూతన పంచాయతీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం ప్రారంభించారు. ముందుగా ఆయన గ్రామంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ కంటిపూడి వెంకటేశ్వరరావు తో కలిసి గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించారు.ఉత్తమ గ్రామపంచాయతీగా భూపాలపట్నం ఎంపిక కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావును, సర్పంచ్ కృష్ణంరాజు, ఉప సర్పంచ్ నిట్ట వెంకటేశ్వర్లు ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మహిళలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిన విధంగా ప్రతి హామీని అమలు పరచామని తెలియజేశారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణంతోపాటు, గ్యాస్ సైతం మాట ఇచ్చిన విధంగా 500 కే అందిస్తున్నట్లుగా తెలిపారు. అక్టోబర్ 2 నుండి నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నట్లుగా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లలను త్వరలోనే ప్రారంభిస్తామని, నియోజకవర్గానికి 3500 సిద్ధంగా ఉన్నాయని, ప్రతి సంవత్సరం 3500 ఇందిరమ్మ ఇల్లులు ప్రభుత్వం మంజూరు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేస్తామని తెలిపారు. మహిళలను గృహ జ్యోతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఎవరికైనా ఎటువంటి ఆపద వస్తే తనను సంప్రదించాలని, వారికి హైదరాబాదులో ఉచితంగా ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేపిస్తామని తెలిపారు. మహిళలు అధైర్యపరవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. భూపాలపట్నం గ్రామపంచాయతీలో ప్రతి ఒక్కరిని ఆనందంగా పలకరిస్తూ, వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో పినపాక మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం, భూపాలపట్నం మాజీ సర్పంచ్ కృష్ణంరాజు, మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి, బండారు సాంబయ్య, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కొర్స ఆనంద్, నవాతి శీను, శ్రీనివాస్ రెడ్డి, సీతయ్య, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, డాక్టర్ దుర్గాభవాని, మండల ఏఈలు, అగ్రికల్చర్ అధికారులు, విద్యుత్ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## నవరాత్రి ఉత్సవాల్లో యువత పాత్ర అభినందనీయం

### సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా





**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో యూవత పాత్ర అభినందనీయమని, పూర్వం నుంచి వస్తున్న ఆచారాలను గౌరవిస్తూ ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహించి భవిష్యత్తు తరాలకు మన సంప్రదాయాలను అందించేందుకు తమవంతు కృషి చేశారని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ముగించుకున్న సందర్భంగా పట్టణంలోని 19, 25 వార్డులు, వివిధ బస్తీల్లో ఉత్సవ కమిటీలు శనివారం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాలను అయన ప్రారంభించి మాట్లాడారు. దేశ భవిష్యత్తు యూవత చేతుల్లోనే ఉంటుందని, యువకులు నాగరికత పోకడలు దూరంగా ఉంటూ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. పచ్చాత్య పోకడలకు దూరంగా ఉంటూ దేశ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించడంతోపాటు ఆచరించాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో నవరాత్రులు, నిమజ్జనం కార్యక్రమాలు నిర్వహణకు తోడ్పాటును అందించిన పొలిసు శాఖకు, మున్సిపల్, గ్రామపంచాయతి శాఖలకు, ఉత్సవ కమిటీలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్, రామారావు, శివరాత్రి సతీష్, అంగడి శివ రాకేష్ కమల రాకేష్, కౌన్సిలర్ సాహెరా బేగం, మాజీ వార్డ్ కౌన్సిలర్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు జోక్యంతో నిలిచిపోయిన డ్రైనేజీ నిర్మాణ పనులు



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** చంద్రుగొండలో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణ పనులు హైకోర్టు జోక్యంతో శనివారం నిలిచిపోయాయి. చంద్రుగొండ ప్రధాన సెంటర్ నుంచి జూలూరుపాడు, బెండలపాడు, వైపులకు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా 1800 ల మీటర్ల డ్రైవ్ నిర్మాణం కోసం గత ప్రభుత్వంలో రూ 12 కోట్ల మంజూరయ్యాయి. ఆ సమయంలో ఎన్నికల కోడ్ రావడంతో పనులు ప్రారంభం కాలేదు. ఇటీవల పనులు ప్రారంభించేందుకు ఆర్ అండ్ బి అధికారులు కొలతలు తీస్తున్న సమయంలో ఇళ్లు, ప్రహరీ, తదితర నిర్మాణాలు కోల్పోతున్న వారు అడ్డుకున్నారు. అయినా అధికారులు డ్రైనేజీ నిర్మాణం పనులు చేపట్టారు. దీంతో ఇళ్ల యజమానులు కొంతమంది హైకోర్టును ఆశ్రయించి శుక్రవారం రాత్రి పనులు నిలుపుదల ఉత్తర్వులు పొందారు. కోర్టు ఆదేశాలతో తాత్కాలికంగా పనులు నిలిపివేశామని ఏఈ లఖన్ నాయక్ తెలిపారు.

# సింగరేణి మేనేజ్మెంట్ మైనింగ్ ఉద్యోగాల్లో మాయాజాలం

### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)** – సింగరేణిలో పరీక్షలు నిర్వహించిన ప్రతిసారి తప్పులు జరిగాయని ఆరోపణలు రావడం సర్వసాదరమైందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ విమర్శించారు.సింగరేణి ఇటీవల నిర్వహించిన పరీక్షలో జరిగిన తప్పిదాలపై పరీక్ష రాసిన అభ్యర్థులతో కలిసి హెడ్ ఆఫీస్ ఎదుట నిరసన తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు రిజర్వేషన్ తో యువకులకు చేజారిన ఉద్యోగ అవకాశాలు.తప్పులతడగా ప్రశ్న పత్రాల 'కీ' మహిళా రిజర్వేషన్స్ ,కీ లోని తప్పుల వల్ల మేనేజ్మెంట్ ట్రైనీ ఎగ్జామ్ రాసిన మైనింగ్ నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏడు సంవత్సరాల తర్వాత మేనేజ్మెంట్ ట్రైనీ మైనింగ్ ఉద్యోగల భర్తకి విడుదల చేసిన నోటిఫికేషన్ వల్ల నిరుద్యోగులకు నష్టమే తప్ప లాభమే లేదని అభిప్రాయం వ్యక్తం అవుతుంది.సింగరేణి మేనేజ్మెంట్ ట్రైని (మైనింగ్) 1.3.2024 నాడు నోటిఫికేషన్ విడుదల చేసింది.ఉద్యోగ నియామకాల వ్యవహారం అంతా ఈ డి సి ఐ ఎల్ సంస్థకు అప్పగించిన సింగరేణి యాజమాన్యం.సింగరేణి మేనేజ్మెంట్ ట్రైని(మైనింగ్) పోస్టులకు డిసిఐఎల్ సంస్థ 21.07.2024 రోజున ఆన్లైన్లో ఎగ్జామ్ నిర్వహించారు.అనతరం 7.9.2024 రోజు ప్రశ్న పత్రాల కీ విడుదల చేసారు అదేవిదంగా రెస్పాన్స్ షీట్ విడుదల చేశాడు.తప్పు ఒప్పులపై ఒక పోర్టల్ ఓపెన్ చేశారు. ఎగ్జామ్స్ రాసిన అభ్యర్థులు తప్పు ఒప్పులపై అభ్యంతరాలు తెలియజేశారు.ప్రశ్న పత్రాల కీ తప్పులతడగా ఉందని స్టాండర్డ్ మైనింగ్ బుక్స్ లోని ప్రశ్నలకు కూడా కి లో తప్పులు గా చూపించారని అభ్యర్థులు ఆరోపించారు.10.9.2024 రోజు కొంతమంది నిరుద్యోగులు హైదరాబాదులోని సిఎండి బలరామును కలసి కీ లో తప్పులు ఉన్నాయని సరిచేయాలని విజ్ఞాపన పత్రము అందించారు.ఈ సందర్భంగా సిఎండి



బలరాం సబ్జెక్టు ఎక్స్పర్ట్స్ తో తప్పులను సరిదిద్దిస్తానని అభ్యర్థులకు మాట ఇచ్చారని తెలిపారు.తప్పొప్పులు సరిదిద్దకుండానే 17.9.2024 లిస్టు పెట్టారని అందులో కొన్ని తప్పులు ఉన్నాయని అన్నారు.భారతదేశంలో అతిపెద్ద మైనింగ్ సంస్థ అయినా కోల్ ఇండియా లో కూడా మేనేజ్మెంట్ ట్రైని మైనింగ్ పోస్టులకు మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ లేదు.తెలంగాణలోని సింగరేణి సంస్థ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ప్రవేశ పెట్టారు.నిరుద్యోగులైన యువకులకు అన్యాయం చేస్తున్నారని అంటున్నారు. అమ్మాయిలకు హారిజంటల్ రిజర్వేషన్ ఏర్పాటు చేయడం వల్ల మొత్తం 139 పోస్టులో గాను మహిళలకు 44 పోస్టు దక్కుతున్నాయి. 4,127 మంది ఎగ్జామ్ రాశారు. 159 అమ్మాయిలు ఎగ్జామ్ రాశారని మిగిలిన 95 ఖాళీలకు 4,075 మంది మగ నిరుద్యోగులు పోటీ పడుతున్నారని దీనివల్ల యువకులకు అన్యాయం జరుగుతుంది నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇవ్వడంతో పాటు ఫైనల్ కీ లో కొన్ని తప్పులు దొరల వల్ల నిరుద్యోగులు భారీ ఎత్తున నష్టపోతున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం,డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్కలు వెంటనే స్పందించి మరికొన్ని ఖాళీలను ఈ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ లో కలిపి ప్రతిభావంతులైన నిరుద్యోగ అభ్యర్థులకు అన్యాయం జరగకుండా చూడాలని పోస్టుల సంఖ్యను పెంచాలని పలువురు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పరీక్ష రాసిన అభ్యర్థులు వంశీ,సంతోష్,జస్వంత్ రెడ్డి,రాజు,మహేష్ పాల్గొన్నారు.

# ఈనెల 23న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇల్లందు రాక

### పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

### ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ ల ఆధ్వర్యంలో ఘన స్వాగత ఏర్పాట్లు



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)**– తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార మంత్రి హోదాలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి తొలిసారిగా ఇల్లందు మండలానికి వస్తున్న సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున స్వాగతం ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇల్లందు మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహిస్తారని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో దమ్మలపాటి మాట్లాడుతూ మంత్రి ప్రోగ్రాం వివరాలను ఈ విధంగా తెలియజేశారు. 23 ఉదయం 8:15 కు ఖమ్మం నుండి ఇల్లందు చేరుకుంటారని, కాకతీయ నగర్ లో ఏర్పాటు చేసిన అల్పాహారం అనంతరం బయలుదేరి మండల పరిధిలోని ముకుందాపురం– కొత్తగూడెం గ్రామాల మధ్య బీటి రోడ్ రోడ్డుకు శంకుస్థాపన చేస్తారని, అదేవిధంగా మేడికుంట– రామచంద్రపురం బిటి రోడ్డు శంకుస్థాపన చేసి, అక్కడనుండి ఇల్లందు పట్టణంలోని లేక్ పార్క్ లో స్విమ్మింగ్ పూల్ కు శంకుస్థాపన, చెరువుగట్ట, బుగ్గ వాగు, మోడల్ మార్కెట్, ఆర్ అండ్ ఆర్ కాలనీ లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. అనంతరం బుజ్జాయిగూడెం ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పలు శాఖలకు చెందిన అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి అక్కడనుండి ఖమ్మం బయలుదేరి వెళ్తారని దమ్మాలపాటి తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఇల్లందు మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి సైదులు, దొడ్డదానియల్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, నాయకులు మడుగు సాంబ మూర్తి, బోళ్ల సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియాలో స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమం నిర్వహణ

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)**– సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా పరిధిలోని జీఎం కార్యాలయం ఆవరణలో స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమాల్లో భాగంగా పరిశుభ్రత కార్యక్రమం శనివారం నాడు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ పాల్గొన్నారు. తదనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 16 నుంచి 30 వరకు ప్రిపరేషన్ ఫేస్జ్ లో భాగంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పని స్థలాలలో పరిసరాల ,పరిశుభ్రత, కార్యాలయాలు మరియు కాలనీలు సుందరీకరించుకోవడం ఈ కార్యక్రమంలో భాగమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టూ జి ఎం బొల్లం వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రామస్వామి, డిజిఎం సివిల్ రవికుమార్, డీజీఎం పర్సనల్ మోహన్ రావు, ఐ ఎన్ టి



యు సి ప్రతినిధి త్యాగరాజు, ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కే సారయ్య, ఐఎన్టిసి వైస్ ప్రెసిడెంట్ జై వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సింగభూపాలెం అభివృద్ధికి తోడ్పడునందిస్తా

### కరకట్ట పటిష్టతకు ప్రభుత్వం వెంటనే పనులు ప్రారంభించాలి...

### సెంట్రల్ టూరిజం మినిస్టర్ తో మాట్లాడతా..

### ఖమ్మం బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు...





**సుజాతనగర్, సూర్య (మేజర్ న్యూస్)**– సింగభూపాలెం అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ఖమ్మం బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. శనివారం సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువు కరకట్టను ఆయన పరిశీలించి పై ఇరిగేషన్ అధికారులతో ఫోన్లో మాట్లాడి అక్కడే ఉన్న సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. సింగభూపాలెం చెరువు పర్యాటక అభివృద్ధికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని , ఇది కొత్తగూడెం పట్టణానికి చేరువలో ఉందన్నారు. చెరువు శిఖం భూమి 1248 ఎకరాల్లో విస్తరించి, సువిశాలంగా , ప్రకృతి అందంతో తులతూగుతుందని, 2500 ఎకరాల ఆయకట్టుతో చెరువు గ్రీనరీగా ఉందని, చెరువు అభివృద్ధికి నా వంతు తోడ్పాటు అందిస్తానని అన్నారు. సెంట్రల్ టూరిజం మినిస్టర్ తో మాట్లాడి తెలంగాణ ప్రభుత్వ సమన్వయంతో ముందుకు పోతానని అన్నారు. చెరువు కట్ట వద్ద పనులను పరిశీలించానని, కొన్ని లేయర్లు దెబ్బతిన్నాయని, కరకట్ట ప్రతిష్టకు తెలంగాణ ప్రభుత్వం పనులను వెంటనే ప్రారంభించాలని అన్నారు. చెరువు కట్ట పటిష్టంగా ఉంటే టూరిజంగా అభివృద్ధికి ఈ ప్రాంతం ఎంతో అనువుగా ఉంటుందన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలలో పర్యటించి తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట కొత్తగూడెం అసెంబ్లీ కన్వీనర్ టి నరేంద్రబాబు, పార్లమెంట్ కో కన్వీనర్ బుడగం రవి, జల్లా రపు శ్రీను,మండల అధ్యక్షుడు భూక్యా రాజేష్ నాయక్, గుగులోతు రమేష్ బాబు, కొల్లి నరేంద్రబాబు, బొడ్డు బుజ్జి, లక్ష్మీనారాయణ రెడ్డి, రాందాస్, మాన్సింగ్, హనుమ, భద్రు, శంకర్ యాదవ్, కూరపాటి రామారావు, సంగు రాజేష్, క్రాంతికుమార్, అనిల్, హేమంత్, మౌనీత్, శ్రీకాంత్, వెంకన్న, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 23న ఎమ్మార్వో కార్యాలయాల ముందు ధర్నాను జయప్రదం చేయండి

### కార్మిక వర్గానికి జేఏసీ పిలుపు

**టేకులపల్లి సూర్య ( మేజర్ న్యూస్)**– కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నాలుగు లేబరు కోడ్ లను అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని తదితర డిమాండ్లతో జేఏసీ ఆధ్వర్యంలో కార్మిక శాఖ కార్యాలయాల, తహసిల్దార్ కార్యాలయం ముందు ఈనెల 23న జరుగు ధర్నాలను జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు శనివారము పిలుపు నిచ్చారు.శనివారం టేకులపల్లి లో ఏఐటియుసి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడా కార్పొరేట్లకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్ ల ను తీసుకువచ్చి



కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేశారని అన్నారు .కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబరు కోడ్ ల కువ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించి తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా తహసిల్దార్ కార్యాలయం ముందు జరుగు ధర్నాకు సంఘటిత అసంఘటిత రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు .ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు గుగులోతు రామచందర్, సిఐటియు నాయకులు కడుదుల వీరన్న, ఐఎఫ్టియు నాయకులు బోడ మంచ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల హక్కుల కోసం నిరతరం శ్రమిస్తాం

**కే. సారయ్య,ఎండి నజీర్ అహ్మద్**



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కార్మికుల హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తామని, లాభాల వాటా కు బాట వేసిందే ఏఐటియుసి నని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే.సారయ్య ఇల్లందు బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ పేర్కొన్నారు. శనివారం జనరల్ మేనేజర్ కార్యక్రమంలో జరిగిన ఫిట్ సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ లాభాల వాటా పది శాతం సాధించింది మొదలు ప్రస్తుతం 33% వరకు కార్మికుల పక్షాన పోరాడి లాభాల బోనస్ ఇప్పిస్తున్న ఘనత ఏఐటీయూ సీదేనని దీనిని కార్మిక సోదరులు గమనించాలని వారు కోరారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి కంపెనీ ఆర్జించిన రూ 2388.5 కోట్ల లో కార్మికులకు 33 శాతం వాటా అనగా రూ 2388.5 కోట్లను చెల్లించుటకు తద్వారా సగటున వొక్కొక్క ఉద్యోగికి రూ 1.88 లక్షలు వస్తుందని మిగిలిన 67 శాతం యాజమాన్య వాటా నుండి కాంట్రాక్ట్ కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 5000/–లు, వరద బాధితుల సహాయర్థమ్ రూ. 10.25 కోట్లను యాజమాన్య వాటా నుండి కార్మికుల జీతల నుండి కోత లేకుండా చెల్లించుటకు సింగరేణి యాజ మాన్యం అంగీకరించిందని వారు తెలిపారు. గుర్తింపు సంఘంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కార్మికులకు లాభాల వాటా పెంచి, సకాలంలో ఇప్పించడమే కాక కార్మికుల జీతాల నుండి ఎలాంటి కోత లేకుండా యాజమాన్యం కోటా నుండి వరద భాదితుల సహాయనిధికి ఇప్పించిన ఘనత కూడా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) దే అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు మొదటిసారిగా రూ. 5000/– లాభాల వాటా ఇప్పించిన ఘనత కూడా ఏఐటినయూసి కే దక్కుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాద్యక్షులు దాసరి రాజారామ్ ,జీఎం కార్యాలయం ఫీట్ కార్యదర్శి లచ్చిరామ్, సహయ కార్యదర్శి అజ్మీరా కిషోర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరన్న, దాట్ల వేంకటేశ్వర్లు, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్‌ను సన్మానించిన గౌస్ మొయినుద్దీన్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను ఆల్ ఇండియా కాంగ్రెస్ అసంఘటిత కార్మికులు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఖాజా గౌస్ మొయినుద్దీన్ హైదరాబాద్ కు వెళ్లి సన్మానించారు. తన బాల్యం నుండి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ ఆయన ఎన్ఎస్‌యుఐలో పనిచేసిన గౌస్ మొయినుద్దీన్ కు టీపిసిసి అధ్యక్షులుగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్ కు మధ్య ఆనాటి నుండే స్నేహ సంబంధాలు ఉండేవి. ఆనాడు ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షునిగా పగ్గాలు చేపట్టిన మహేష్ కుమార్ గౌడ్ సూచనలను ఖాజా గౌస్ మొయినుద్దీన్ పాటించేవారు. ఇల్లందు మండల, జిల్లా స్థాయిలో పార్టీ పదవులను అనుభవించిన ఖాజా గౌస్ మొయినుద్దీన్ గాంధీభవన్, సెక్రటేరియట్లలో ప్రజలకు కావలసిన పనులను అనాటి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మంత్రులను కలిసి చేయించేవారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మంత్రులతో ఆయనకు సత్సంబంధాలు ఉండేవి.

## గవర్నర్ కి రైతు రుణమాఫీ విషయమై పోస్టు కార్డుల ద్వారా అభ్యర్థనలు పంపించిన రైతులు




**ఇల్లందు రూరల్,సూర్య( మేజర్ న్యూస్)–** రొంపేడు గ్రామ పంచాయతీకి చెందిన వ్యవసాయ రుణమాఫీ కాని రైతులు వినూత్న రీతిలో అజ్మీరా భావ్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో రూ 2 లక్షల రైతు రుణమాఫీని కోరుతూ అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం పైన చర్యలు తీసుకోవాల్సిందిగా రాష్ట్ర గవర్నర్ కి పోస్ట్ కార్డుల ద్వారా లేఖలు రాసి పంపారు. ఈ సందర్భంగా ఇల్లెందు మండల మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీరా భావ్ సింగ్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ ద్వంద వైఖరి మానుకోవాలని రాష్ట్ర రైతులందరికీ వెంటనే రుణమాఫీ చేయాలనిడిమాండ్ చేసారు. అలాగే రాష్ట్ర రైతులందరికి రుణమాఫీ కాకముందే రుణమాఫీ అయిందని అబద్ధపు మాటలు మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మీద అవాకులు, చవాకులు పేలుతున్న ముఖ్యమంత్రి నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి నిజాయితీ ఉంటే రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా 100% శాతం రుణమాఫీ జరిగింధని నిరూపించాలని లేనిపక్షంలో బేషరతుగా హరీష్ రావు క్షమాపణలు చెప్పాలని, అలాగే అబద్ధపు మాటలు మాట్లాడినందుకు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇదే విషయం వినూత్న పద్ధతిలో పోస్ట్ కార్డుల ద్వారా రుణమాఫీ కానీ రైతుల సమస్యలు తీసుకెళ్లామని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కూడా ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని అలాగే రుణమాఫీ కానీ రైతులందరికీ రాష్ట్ర పెద్దగా బాధ్యత తీసుకొని రుణమాఫీ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియూ స్థానిక రైతులు కాసాని. హరిప్రసాద్ యాదవ్ అజ్మీరా రాంబాబు,బానోత్. బాల వాంకుడోత్ వీరన్న,ఈసం సారయ్య, భానోత్ మోతిలాల్, బుక్యా రంజి, కబ్బాకుల ఎంకన్న,కబ్బాకుల లక్ష్మి పాదం రమాదేవి, అజ్మీరా రామచందర్, పోశం వీరయ్య, పొగాకు సీతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ ప్రాథమిక పాఠశాలలకు వెంటనే గ్రాంట్ విడుదల చేయాలి

**టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు.**



**ఆళ్ళపల్లి సూర్య(మేజర్ న్యూస్) –** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలో గల ఆశ్రమ ప్రాథమిక పాఠశాలలకు గ్రాంటును విడుదల చేయాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగరాంబాబు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఐటీడీఏ ప్రాథమిక ఆశ్రమ పాఠశాలలకు 2018 నుండి నేటి వరకు అంటే సుమారు ఆరు సంవత్సరాలుగా ఎటువంటి గ్రాంటు విడుదల చేయలేదని అన్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న డే స్కాలర్ విద్యార్థులకు ఉచిత దుస్తులు నోట్ పుస్తకాలు అందించలేదని, కనీస సౌకర్యాలు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఆయా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు స్టేషనరీ ఖర్చులు చెల్లించక మానసికంగా ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా ఐటీడీఏ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఈ ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండైనా గ్రాంటును విడుదల చేయాలని ఐటీడీఏ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ రామయ్య కె.రామకృష్ణ జి కుమార్ రాజా,బి రవి బి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి పచ్చదనం పరిరక్షణే లక్ష్యంగా మొక్కలు నాటే కార్యక్రమం



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రకృతి పచ్చదనం పరి రక్షణే లక్ష్యంగా ప్రకృతి ప్రేమికుడు పాషా చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు బి. బిక్షం,స్తానిక ప్రాథమిక వైద్యశాల,అలాగే రైతువేదిక ప్రాంగణం హనుమాన్ విగ్రహంవద్ద స్థానిక వైద్యాదికారి రేవంత్, వ్యవసాయాధికారి అనిల్ కుమార్ తో కలిసి వేప రావి మొక్కలు నాటడం జరిగింది. ఈ సంధర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బిక్షం మాట్లాడుతూ ప్రకృతి పర్యావరణం పచ్చదనం పరిరక్షణ లక్ష్యంగా ఉపాధ్యాయులు మహమూద్ పాషా అనేక కార్యక్రమాలు చేపట్టారని అందులో భాగంగా భావితరాలవారికి చక్కటి ప్రాణవాయువునందించే సంకల్పంతో రావి వేప మొక్కలు నాటే కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ పాల్గొని మొక్కలు నాటడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని వాటిని పరిరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పరమ ప్రభాకర్ కాసబోయిన వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ సదానంద చారి రాజు సతీష్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా మండల విద్యార్థుల క్రీడా పోటీలు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో 19,20,21 తేదీలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల టేకులపల్లి పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలు విద్యార్థిని విద్యార్థులకు ఉత్సాహంగా నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి శనివారం తెలిపారు. ఈ క్రీడా పోటీలను మండల విద్యాశాఖ అధికారి ప్రారంభోత్సవం చేయడం జరిగిందని ,జి హెచ్ ఎస్ టేకులపల్లి ప్రధానోపాధ్యాయులు కన్వీనర్ గా వ్యవహరిస్తూ పోటీలను నిర్వహించారని తెలిపారు. ఈ పోటీల నిర్వహణలో అన్ని ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులుగా పాల్గొనే ఈ పోటీలను విజయవంతం చేశారన్నారు. ఈ పోటీలో పాఠశాల వారీగా విజేతలు బాలికల విభాగం అండర్ 17 వాలీబాల్ ప్రధాన ఈఎంఆర్ఎస్ టేకులపల్లి ,ద్వితీయ జి హెచ్ ఎస్ టేకులపల్లి, కోకో ప్రధమ కేజీబీవీ టేకులపల్లి, ద్వితీయ జిహెచ్ఎస్ టేకులపల్లి ,అండర్ 14 కబడ్డీ ప్రధామ జిహెచ్ఎస్ టేకులపల్లి, ద్వితీయ ఈఎంఆర్ఎస్ టేకులపల్లి, కోకో ప్రధమ ఈఎంఆర్ఎస్ టేకులపల్లి, ద్వితీయ కేజీబీవీ టేకులపల్లి, బాలురు విభాగం అండర్ 17 వాలీబాల్ ప్రధమ ఈఎంఆర్ ఎస్ టేకులపల్లి ,ద్వితీయ ఏ హెచ్ ఎస్ గంగారం, కబడ్డీ ప్రధమ ఎం జె పి ఎస్ టేకులపల్లి, అండర్ 14 వాలీబాల్ ప్రధాన ఏ హెచ్ ఎస్ గంగారం, ద్వితీయ జి హెచ్ ఎస్ టేకులపల్లి, రన్నింగ్ 1500 రుదామ అంజయ్య గంగారం, ద్వితీయ ఇరినిది గంగారం, 800 లాంగ్ జంప్ పోదామా రామకృష్ణ సులానగర్, ద్వితీయ రాజేష్ బోడు బహుమతులు పొందారని తెలిపారు. ప్రధానోత్సవ క్రీడా కార్యక్రమం లోమండల విద్యాశాఖ అధికారి టి రాంసింగ్ ,ఉన్నత పాఠశాల టేకులపల్లి ప్రధానోపాధ్యాయులు ఎం రంగారావు, కుంటాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె రవి, వివిధ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీనిధి రుణాలు మంజూరు రికవరీలో లక్ష్యాన్ని చేరుకుంటాం ఆర్ ఎం శ్రీనివాస్



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** శ్రీనిధి రుణాలు మంజూరు రికవరీ లో లక్ష్యాన్ని చేరుకుంటామని ఆ మేరకు మండల గ్రామస్థాయిలో సిబ్బంది కృషి చేస్తున్నారని శ్రీనిధి రీజనల్ మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. శనివారం చంద్రుగొండ ఐకెపి కార్యాలయాన్ని ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం రీజినల్ మేనేజర్ విలేకరులతో మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో డ్వాక్రా మహిళలకు రూ 94 కోట్ల శ్రీనిధి రుణాలు మంజూరు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఇప్పటివరకు 1639 సంఘాలకు రూ 15 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. 50 శాతం రుణాలు చెల్లింపులు జరిగాయన్నారు. లక్ష్యాన్ని చేరుకునేందుకు తమ సిబ్బందిని సిద్ధం చేస్తున్నామన్నారు ఈ సమావేశంలో ఏపీఎం సంతోష్ పాల్గొన్నారు.

# సింగరేణి లాభాల్లో కార్మికులకు 33% వాటాపై హర్షం

## – ఏఐటియుసి కార్పొరేట్, ఏరియాల బ్రాంచి కార్యదర్శులు




కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – 2023–24 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి కంపెనీ ఆర్జించిన 2388.5 కోట్ల రూపాయలలో కార్మికులకు 33 శాతం వాటా చెల్లింపుపై సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కార్పొరేట్ బ్రాంచి కార్యదర్శి ఎస్.వి.రమణమూర్తి, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జునరావులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం శేషగిరి భవన్ లో జరిగిన యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ లాభాల వాటాలో సగటున వొక్కొక్క ఉద్యోగికి 1.88 లక్షలు వస్తుందని మిగిలిన 67 శాతం యాజమాన్య వాటా నుండి కాంట్రాక్ట్ కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5000/–, వరద బాధితుల సహాయర్థమ్ రూ. 10.25 కోట్లను యాజమాన్య వాటా నుండి కార్మికుల జీతాల నుండి కోత లేకుండా చెల్లించుటకు సింగరేణి యాజమాన్యం అంగీకరించి దన్నారు. ఈ లాభాల వాటా 10 శాతం సాధించింది మొదలు ప్రస్తుతం 33 శాతం వరకు కార్మికుల పక్షాన పోరాడి ఇప్పిస్తున్న ఘనత ఏఐటియుసి దేనని దీనిని కార్మిక సోదరులు గమనించాలని వారు కోరారు. కార్మికుల జీతాల నుండి ఎలాంటి కోత లేకుండా యాజమాన్యం కోటా నుండి వరద బాధితుల సహాయనిధికి ఇప్పించిన ఘనత కూడా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటిలయూసి) దేనన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు మొదటిసారిగా రూ. 5000/– లాభాల వాటా ఇప్పించిన ఘనత కూడా ఏఐటిరయూసికే దక్కుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.వీరస్వామి, కార్పొరేట్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ క్రిస్టోఫర్, సహాయ కార్యదర్శి ఎస్. రాము, నాయకులు జె. రమేశ్, ఎర్ర రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నుండి రక్షణ కొరకే గల్లి గల్లికి బ్లీచింగ్ పౌడర్

– సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలే నా బాధ్యత

– 10 వ వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ



కొత్తగూడె అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) – వర్షాకాలంలో ప్రజలకు వచ్చే సీజనల్ వ్యాధుల భారీన పడకుండా ప్రజల యొక్క ఆరోగ్య పరిరక్షణ దృష్టిలో పెట్టుకొని పదో వార్డులోని అన్ని గల్లీలలో సైడ్ డ్రైనేజీలపై బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగిందని, అది తన బాధ్యత అని పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ అన్నారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి విషజ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దాని దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో మున్సిపల్ అధికారులు స్పందించి బ్లీచింగ్ పౌడర్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా తమ తమ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా సీజనల్ వ్యాధి నుండి రక్షణ పొందవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంగం సభ్యులు మార్తమ్మ, వెంకటలక్ష్మి, రాజేశ్వరి, శానిటేషన్ సిబ్బంది శాంత, స్వరూప, సందీప్ ,డ్రైవర్ బాబా, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి కృషి ఫలితమే లాబాల వాట ఒప్పందం






టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– ఏఐటియుసి కృషి ఫలితమే లాబాల వాట ఒప్పందం జరిగిందని వర్కర్స్ యునీయన్ కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లు అన్నారు. శనివారం ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునీయన్ ఆధ్వర్యంలో కెటిసిలో జరిగిన ఫిట్ సమావేశంలో వారు మాట్లాడారు . గత 2023 – సంవత్సరానికి గాను కంపెనీ వచ్చిన లాభాల వాటా నుండి పర్మినెంట్ కార్మికులకు 33 శాతం లాభాల వాటను శుక్రవారం ప్రకటించిందని, అనేక సంవత్సరాలుగా కార్మికులు చేస్తున్న పోరాట ఫలితంగా ఉద్యమ ఫలితంగా, ప్రస్తుత కొత్తగూడెం ఎమ్మెల్యే, వర్కర్స్ యునీయన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు సారధ్యంలో గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కె రాజ్ కుమార్ కృషితో కాంట్రాక్టు కార్మికులకు కూడా ఒక్కొక్కరికి సుమారు 25 వేల మందికి గాను రూ 5000 ల చొప్పున ప్రభుత్వం ప్రకటించిందన్నారు. సింగరేణి కార్మికుల హక్కుల కోసం పోరాడుతామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని అన్నారు. ప్రధానంగా సొంత ఇంటి పథకం, పేరెక్స్ మీద ఇంకంటాక్స్ రీఅంబర్స్ మెంట్ తదితర అంశాలపై త్వరలో కార్పొరేట్ నిర్మాణాక సమావేశంలో మాట్లాడుతామని తెలిపారు. ఏఐటియుసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా జీవో 22ను కూడా అమలు చేసి కాంట్రాక్టు కార్మికుల పట్ల ఉన్న ప్రేమ ప్రభుత్వం చాటుకోవాలని భవిష్యత్తులో కూడా కాంట్రాక్టు కార్మికులు ఐక్యంగా ఉండి వేతనాలు పెంచుకోవడంతో పాటు అనేక హక్కుల సాధించుకోవడానికి సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు, టిజెఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ కృష్ణ, ఫీట్ సహాయ కార్యదర్శులు షేక్ సర్వర్, బానోత్ బాలాజీ, సామల శ్రీనివాస్, రామకృష్ణ చారి, జివి శ్రీనివాస్, బాషబోయిన అశోక్ కుమార్, వేంగళ రవి, ఎస్ ఐలయ్య, పెరుగు భాస్కర్, నాగరాజు,అయ్యోరి శ్రీనివాస్, వేంకటనర్సయ్య, హీరాలాల్, జంపయ్య,జాన్ మొహ్మద్, కిషోర్, అశోక్, ప్రనయ్ కుమార్, ఎల్లా రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బేతంపూడిలో పోషణ మాస కార్యక్రమం నిర్వహణ



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని బెతంపూడిలో పోషణ మాసం ప్రోగ్రాం సిడిపిఓ కే.ఎం. తారా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువగా పోషకాలు ఉన్న ఆహారాన్ని తినాలని , వయస్సు కు తగ్గ బరువు, వయస్సు కు తగ్గ ఎత్తు, లేని పిల్లలకి బాళామృతము, ప్లస్, ఇస్తామన్నారు. బాల్య వివాహాలు, అక్రమ రవాణా, బడి మానేసిన పిల్లలు, ఉంటే 1098 కి కాల్ చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా అన్నప్రాసన, అక్షరాభ్యాసాలు చేశారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ కే అనురాధ, స్కూల్ హెచ్ఎం వెంకట్రావు, అంగన్వాడీ టీచర్స్ లలిత, సుగుణ, అరుణ, వెంకట నరసమ్మ, భద్రమ్మ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ 3వ రాష్ట్ర మహాసభకు విస్తృత ప్రచారం

-ప్రచారం నిర్వహిస్తున్న నిమ్మటూరి లచ్చయ్య



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండల పరిధిలోని ఆటో డ్రైవర్,వర్కర్ లను ఆటో వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నిమ్మటూరి లచ్చయ్య, యూనియన్ సభ్యులు కలిసారు. ఈ సందర్భంగా ఆయన కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే ఏఐటియుసి 3వ రాష్ట్ర మహాసభల్లో ఆటో వర్కర్స్ పాల్గొని జయప్రదం చేయ్యాలని కొరారు. లచ్చయ్య మాట్లాడుతూ ఆటో కార్మికులు అనేక అవస్థలు పడుతున్నా ప్రభుత్వ పాలకులు కార్మికుల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు రూ 12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఇందిరమ్మ ఇల్లు ప్రతి ఆటో కార్మికులకు 6 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహాసభలో ఆటో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీమండల అధ్యక్షుడు గార్లపాటి శివకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు గార్లపాటి వీరభద్రం, పాపకొల్లు ఆటో అడ్డా ప్రెసిడెంట్ పొనగంటి మహేష్, శివ, దానేలు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దేవులపల్లి యాకయ్య నగర్లో సిపిఎం శాఖల సంయుక్త మహాసభలు

–సిపిఎం శాఖల మహాసభలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య.




ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్). పట్టణంలోని దేవులపల్లి యాకయ్య నగర్ లో సిపిఎం శాఖల సిపిఎం మహాసభలు శనివారం జరిగాయి. ఏలూరి భవన్ లో దేవుల పల్లి యాకయ్య నగర్ రాజీవ్ నగర్ శాఖల సమావేశం దాసరి లీలారాణి,గడ్డం వైకుంఠం ల అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన జమిలి ఎన్నికల ఎన్నికలు మన సమాఖ్య విధానానికి వ్యతిరేకమని రాష్ట్రాల అధికారాన్ని కేంద్రం హరించడమే నని ఆయన అన్నారు. జమిలీ ఎన్నికల విధానాన్ని సీపీఎం పార్టీ వ్యతిరేకిస్తున్నారని అన్నారు.అసలు ఎన్నికలనేవి దామాషా పద్ధతిని అవలంభించాలని సీపీఎం ఏనాటినుండో కోరుకుంటున్నారని అన్నారు.నరేంద్రమోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు అమలు చేయడం కోసమే జమిలీ ఎన్నికల ను తెస్తున్నదని ఆయన తెలిపారు.లేబర్ కొడ్ల వ్యతిరేకంగా జరుగు తున్న పోరాటాలకు సీపీఎం పార్టీ సంపూర్ణ మద్దతిస్తున్న దని అన్నారు. కార్యక్రమంలో అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, ఆలేటి కిరణ్ కుమార్,సుల్తానా, దారావత్ రాందాస్, హుస్సేన్, వెంకన్న, వీరభద్రం, సుజాత, సంతోష, కౌసల్య, లక్ష్మి హుస్సేన్, రాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అమర వీరుల లకు నివాళులు అర్పించారు.

# అన్నదాతకు కన్నీళ్లు

**-ఎన్నికల హామీగానే మిగిలిపోతున్న మోట్లవాగు రిటైనింగ్ వాల్ .**

**-ప్రతీ ఏటా ఇసుక మేటలతో దిగాలు చెందుతున్న రైతాంగం**

**-కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు**





**కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్) -**
ఇరవై రోజుల కింది వరకు పచ్చని పంటలతో కళకళలాడిన పొలాలు! ఇప్పుడు ఎటుచూసినా ఇసుక మేటలు, రాళ్లు రప్పలు దర్శనమిస్తున్నాయి. లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టిన పంట పొలాలు, ఇప్పుడు కనీసం ఆనవాళ్లు లేకుండా ఎడారిని తలపిస్తున్నాయి. సుమారు 5 అడుగుల మేర వేసిన ఇసుక మేటలు, కర్షకుల గుండెల్ని పిండేస్తున్నాయి.వరదలతో సాగుభూముల్లోకి వచ్చిన ఇసుక మేటలు తొలగించలేక రైతులు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి. కొంత మంది రైతులు కొంత మేరకు ఇసుక మేటలు తొలగించుకొని మళ్లీ నాట్లు వేయడానికి సిద్ధమవుతున్నారు. మరికొందరు ఇసుకమేటలను తొలగించుకునే ఆర్థిక స్థోమత లేక ప్రతిసారి పంటను వదులుకుంటున్నారు.మండలంలోని నీలాద్రి పేట గండి నుండి తాటి గూడెం గ్రామం మధ్యలో ప్రవహిస్తున్న మోట్లవాగు ప్రవాహము తో ప్రతీ ఏటా 15 నుండి 20 హెక్టార్ల పంట పొలాలలో ఇసుక మేటలు పోయడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు .మోట్లవాగు కాలువకు చెక్ డాం నిర్మించడంతో ప్రవాహం పెరిగి రెండు వైపులా కోతకు గురవుతూ పంట పొలాలలో ఇసుక మేటలు పోస్తుంది . గాంధీనగర్ నుండి తాటిగూడెం గ్రామం మధ్యలో కాలువకు రెండు వైపులా ఇసుక నేలలు కావడంతో ప్రతి ఏటా కోతకు గురవుతూ పంట నష్టపరుస్తుంటే రైతాంగం ఏమి చేయాలో, ఎవరికి చెప్పుకోవాలో తెలియని నిస్సహాయక స్థితిలో ఉన్నారు . ప్రతిసారి ఎన్నికల సందర్భంగా మోట్లవాగు కు నీలాద్రి పేట గండి వద్ద ప్రాజెక్టు కడతామని కాలువకు రెండువైపులా గోడ నిర్మిస్తామని తాటిగూడెం గ్రామంలోని గాంధీ నగర్ వద్ద కొన్ని మీటర్ల వరకు సర్వే చేసినప్పటికీ అది ఇప్పటివరకు ఆచరణలోకి రాలేదు పంట నష్టపోతున్న రైతులు అనేక సందర్భాల్లో స్థానిక ప్రజాప్రతినిధులకు అధికారులకు విన్నవించుకున్న స్పందించడం లేదని వాపోతున్నారు . ఎన్నికలు వచ్చిన ప్రతిసారి వాగ్దానాలు ఇస్తున్నారే తప్ప మా ఇబ్బందులు ఎవరికి కనపడవని ఎవరు మమ్మల్ని పట్టించుకోరని రైతాంగం ఆందోళన చెందుతున్నారు వర్షాకాలం వచ్చిందంటే చాలు ఎటువైపు కట్ట తెగుతుందో ఎవరి పొలంలో ఇసుక మేటలు వేస్తుందో అని ఆందోళన తప్ప వేరే ఇతర ఆలోచనలు లేవని మళ్లీ ఎన్నికలు వచ్చేనాటికి కొంత హడావుడి చేసి సర్వేలు చేసేలా ఉన్నారని దశాబ్దాలుగా ఎన్నికల హామీగానే మిగిలిపోతున్నాయి.
ప్రభుత్వ పరిహారానికి సంబంధించి మార్గదర్శకాలు లేవు. పంటలపై పెట్టిన పెట్టుబడులను రైతులు పూర్తిగా కోల్పోయారు. జరిగిన నష్టాన్ని కళ్లెదుట చూసి రైతులు ఆవేదనకు గురవుతున్నారు.

**-పోలేబోయిన కుమారస్వామి బాధిత రైతు**

ప్రతిసంవత్సరం గండి పడి రెండు ఎకరాలు పంట మొత్తం ఇసుక పోసి నాశనం అయిపోతుంది . ఎంత ప్రయత్నం చేసినా సాధ్యం కాక ఆ పొలంలో పంట వేయడం ఆపివేస్తున్న ఇసుక మేటలు పోయడంతో పెట్టుబడి ఖర్చులు కూడా రావటం లేదు . ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి ఎన్నిసార్లు మా బాధలు చెప్పుకున్న పరిష్కారం కావడం లేదు కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకొని గండ్లు పడకుండా కాలువకు గోడ నిర్మించాలని కోరుతున్నాం .

**-చంద పాపారావు బాధిత రైతు**

మోట్లవాగుతో ప్రతి ఏటా హరిగోసపడుతున్నాం. చిన్న వర్షం పడిన వాగు ప్రవాహం భారీగానే వస్తుంది ఇసుక నేల కావడంతో కోతకు గురవుతుంది. పంట పొలాలు మొత్తం ఇసుక మేటలతో ఆగం అయిపోతున్నాయి. ప్రతి ఆట పంటలు పండకుండా నాశనం అయిపోతున్నాయి. భారీ వర్షాలు వచ్చి ఇసుక మేటలు పోసిన నాడే అధికారులు ప్రజాప్రతినిధులు వచ్చి పరామర్శిస్తారు తర్వాత షరా మామూలే ప్రభుత్వం మా బాధలను పట్టించుకోవాలని కోరుతున్నాం.

## తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలి

**-పెండ్యాల విజయభాస్కర్**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**
తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును తొలగించాలనే నిర్ణయం సరైనది కాదని, నిర్ణయం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో విజయభాస్కర్ మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించి తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని కాపాడారని తెలిపారు. పొట్టి శ్రీరాములు స్వాతంత్ర్యోద్యమంలో చురుకుగా పాల్గొని మహాత్మా గాంధీ ప్రశంసలు అందుకున్నారని, అంతటి వ్యక్తి ఏ ప్రాంతానికో, ఒక రాష్ట్రానికి చెందిన వ్యక్తి కాదన్నారు. శుక్రవారం జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు మార్చాలన్న నిర్ణయానికి ఆమోదం తెలపడం పట్లతెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలలోని ఆర్యవైశ్యులు,తెలుగు భాషాభిమానులు తీవ్రంగా ఖండిస్తున్నారని పేర్కొన్నారు. తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును మార్చి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టా లనే నిర్ణయాన్ని ప్రభుత్వం పునరాలోచించుకోవాలని కోరారు. సురవరం ప్రతాపరెడ్డి పేరు మరో కొత్త ప్రాజెక్టు కు పెట్టి ఆయన్ను గౌరవించాలని, తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును యధావిధిగా కొనసాగించాలని విజయభాస్కర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

**-కుటుంబాన్ని ఓదార్చిన ఆర్థిక సహాయం అందజేత**

**-అండగా ఉంటానని భరోసా**



**ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-**
మండలపరిధిలో అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శనివారం పర్యటించారు. ఈక్రమంలో ఇటీవలే పుసుగూడెం వద్ద జరిగిన ఆటో, కార్ యాక్సిడెంట్లో లైన్ మెన్ రచ్చా ఉపేందర్ చిన్న కుమారుడు మృతి చెందగా వారి పెద్ద కుమారుడికి గాయాలై ఇంట్లో ఉండగా వారి నివాసానికి వెళ్లి కుటుంబాన్ని ఓదార్చి పెద్ద కుమారుడి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేసారు. అనంతరం పాతూరు గ్రామంలోని శివ కుమార్ ఇంటికి వారి ఆహ్వానం మేరకు వెళ్లారు. అనంతరం భగత్ సింగ్ నగర్(గ్రామం)లో బొప్పిడీ సురేష్ దశ దిన కార్యక్రమంలో పాల్గొని కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మొరంపుడి అప్పారావు, సెనగపాటి సీతారాములు, సుందర్, సున్నం సుశీల,పుష్పాల చందర్ రావు, పుష్పాల హనుమంతు, మండల టి ఆర్ ఎస్ వి అధ్యక్షులు గుంట్రు కృష్ణ, పుష్పాల సాయి, బొంతు నందు,శేషు, రవి, ధర్మ, మీడియం శ్రీను,అంజు, స్వరాజ్, అశోక్, బొర్రా సుధాకర్,దుర్గ రావు, రమేష్, ఆంగోతు నాగేశ్వరరావు, నవీన్,సైదులు, గంగవరపు సుధాకర్, సోయం ముత్యాలు, నాగరాజు, సందీప్, మీడియం బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న రేవంత్ సర్కార్

**-జారే ఆధ్వర్యంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు**

**- కాంగ్రెస్ నాయకుడు రాజేష్**



**ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-**
మండలం జగన్నాధపురం లో జరుగుతున్న యల్ పి జి గ్యాస్ సబ్సిడీ బాండు పంపిణీ ని కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జగన్నాధపురం పంచాయతీ లో తొలి విడత లో 465 బాండ్లు పంపిణీ జరుగుతుందని సాంకేతిక లోపం వలన కొంత మంది కి బాండ్లు మంజూరు కాలేదన్నారు. బాండు రాని వారు మండల పరిషత్ కార్యాలయం లో ఫిర్యాదు చేసే అవకాశం ఉందని ప్రజా పాలన దరఖాస్తు లో వివరాల సర్దుబాటు కు అవకాశం ఉందని తెలిపారు. అదే విధంగా దరఖాస్తు చేయని వారు రెండో విడత ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ రూ 500లకు గ్యాస్ సిలిండర్ హామీ ని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ అభయ హస్తం కార్యక్రమం ద్వారా మహాలక్ష్మి పథకం అమలు చేసి హామీ నిలబెట్టు కుందని అన్నారు. మండలం లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నాయకత్వం లో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ ఇబ్రహీం, సూపర్ వైజర్ మరీదు, రాం సురేష్, పాల్గొన్నారు.

# ఐటిసి ఎమ్ఎస్.కే యూత్ ఆధ్వర్యంలో ఫుడ్ ఫారెస్ట్ ప్లాంటేషన్

## - ఫుడ్ ఫారెస్ట్ ప్లాంటేషన్ ద్వారా రైతులకు అధిక లాభాలు

## - కృషి విజ్ఞాన శాస్త్రవేత్తలు శివ శ్రీనివాస్

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)- ఫుడ్ ఫారెస్ట్ ప్లాంటేషన్ ద్వారా రైతులకు అధిక లాభాలతో పాటు పెట్టుబడి సాయం కూడా గణనీయంగా తగ్గుతుందని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు శివ, శ్రీనివాస్, సంస్థ మేనేజర్ నాగేంద్ర అన్నారు. శనివారం మండల పరిధిలోని సీతాయిగూడెం గ్రామంలో రైతు వ్యవసాయ క్షేత్రంలో ఐటిసి ఎమ్.ఎస్.కే యూత్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఫుడ్ ఫారెస్ట్ వ్యవసాయ కార్యక్రమం మొదలుపెట్టి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజర్ నాగేంద్ర మాట్లాడుతూ.. వ్యవసాయ క్షేత్రంలో ఒక కొత్త కార్యక్రమమైన పైలెట్ ఫుడ్ ఫారెస్ట్ రైతుల పొలాల్లో అరణ్యాన్ని తలపించేలా ఆహార పంటలను సమగ్ర పరిచే విధానం చేయుట జరుగుతుందన్నారు. ఇందులో పండ్ల మొక్కలు, నిమ్మ, పనస, మానవ ఆరోగ్యానికి ఉపయోగపడే కుంకుడు, మునగ, పంట చుట్టూ వెదురు, వెట్టివేరు, అల్లం, వెల్లుల్లి, కంద, మొదలైన రకాలతో ప్లాంట్ ని అభివృద్ధి చేయదలిచామని. దీనివలన రైతుకు ఆహారంతో పాటు, అధిక లాభాలు అలాగే ప్రకృతి జీవజాతులు మనుగడ, పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని అన్నారు. కృషి విజ్ఞాన




కేంద్రం శాస్త్రవేత్తలు శివ, శ్రీనివాస్ మాట్లాడుతూ... ఫుడ్ ఫారెస్ట్ విధానం ద్వారా చాలా రకాల ఉపయోగాలు ఉన్నాయని జపాన్ వంటి దేశాలు ఫుడ్ ఫారెస్ట్ కార్యక్రమం ద్వారా మంచి అభివృద్ధిని సాధించా రన్నారు. ఈ రకమైన ఫారెస్ట్ ను పెంచడానికి ఒప్పుకున్న రైతుని అభినందించారు. ఈ విధంగా చేసే వ్యవసాయంలో ప్రకృతి పరమైన జీవామృతం, ఘనజీవామృతం, ఆకుల కషాయాలు, వంటి వాటిని వాడాలని వాటి ఉపయోగాలు రైతులకు వివరించారు. ఈ కార్యక్ర మంలో సంస్థ సిబ్బంది నాగరాజు, లాలయ్య, నరేష్, సత్యనారాయణ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో ఘనంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు మండలంలోని ఇంద్రానగర్ 1 వద్ద కాలనీ అంగన్వాడి కేంద్రం లో శనివారం గర్భిణీ స్త్రీలకు ఘనంగా సాంప్రదాయ పద్ధతిలో శ్రీమంతం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి మాట్లా డుతూ గర్భిణీలు, బాలింతలు క్రమం తప్పకుండా వైద్యుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఇంటి వద్ద పోషకాహారం తయారు చేసుకునే విధానంపై సమగ్రంగా అవగాహన కల్పించారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల రక్తహీనత నుంచి బయటపడతారని పేర్కొన్నారు.తద్వారా తాము ఆరోగ్యంగా ఉండడంతో పాటు ఆరోగ్యమైన బిడ్డలకు జన్మనిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి , మాజీ వైస్ ఎంపీపీ మండల రాము , మాజీ సర్పంచ్ పాయం లలిత హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు వి విజయలక్ష్మి, వి.చంద్రకళ గ్రామపంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికులకు లాభాలలో వాటా సాధించిన ఏఐటీయూసీ, ఐఎఫ్టియు

## -మల్లెల వెంకటేశ్వర్లు, బంధం నాగయ్య.

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్). సింగరేణి సంస్థ వార్షిక లాభాలలో కాంట్రాక్టు కార్మికులకు ఐదు వేలరూపాయలను ఇప్పించడంలోకార్మిక సంఘాలైన ఏఐటీయూసీ, ఐఎఫ్టియుల కృషి ఫలించిందని ఐ ఎఫ్ టు ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ ఇల్లందు ఏరియా నాయకులు బంధం నాగయ్య లు అన్నారు . శనివారం ఇల్లందు జే కే సివిల్ కాంట్రాక్టు కార్మికుల మస్టర్ వద్ద బ్రాంచి కార్యదర్శి కొత్తపల్లి రఘు అధ్యక్షతన జరిగిన గేటు మీటింగ్లో వారు మాట్లాడుతూ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సింగరేణి చైర్మన్ బలరాం నాయక్ లు సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు లాభాల బోనస్ లో 5000 రూపాయలను ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని వారు అన్నారు. సింగరేణిలో గత పది సంవత్సరాల కాలంలో కేసీఆర్ ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులకు పైసా జీతం పెంచలేదన్నారు. జీతాలు పెంచమని శాసనసభలో మాట్లాడిన ఎమ్మెల్యేలకు స్పందిస్తూ మాజీ ముఖ్యమంత్రి సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు లేరా అని మాట్లాడి వారికి వీరికి ఉత్త చేతులు చూపించి మామ అనిపించారని దీంతో సింగరేణి కార్మికులు తమ వంతు టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వంలో , సింగరేణి చైర్మన్ బలరాం నాయక్ కాంట్రాక్టు కార్మికులకు, వైద్య సదుపాయం మీద కార్మికుల వెల్ఫేర్



ఇన్సూరెన్స్ మీద దృష్టి పెట్టారని అన్నారు. వార్షిక లాభాలలో కూడా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, మల్లు విక్రమార్కకు తాము అనేకసార్లు వినతిపత్రం అందజేశామని దాని మూలాన ఇవాళ కాంట్రాక్టు కార్మికులకు 5, వేల రూపాయలు లాభాల వాట ప్రకటించడం హర్షదాయకమన్నారు. కాంటాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచి కార్మికుల కుటుంబాలను ఆర్థిక ఇబ్బందుల నుండి కాపాడాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు పెనాల్టీలను రద్దు చేయాలని, ఖాళీ కోటర్స్ లను కాంట్రాక్టు కార్మికులకు కేటాయించాలని ఈ విషయమై సింగరేణి గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యాన్ని ప్రభుత్వాన్ని ఒప్పించే విధంగా కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో, తరుణ్, జగదీష్,లింగమూర్తి, మంజు, ఎల్లమ్మ,మల్లికా, జమున, గంగా, రాజేశ్వరి విజయ, లీల, షర్మిల, దుర్గ, చిలకమ్మా, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్టియు ఆళ్లపల్లి మండలం నూతన కమిటీ ఎన్నిక



ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్) - మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పి.ఆర్.టి.యు మండల నూతన కమిటిని అధ్యక్షులు కిషన్ అధ్యక్షతన, నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా ధనసరి మోహన్ బాబు ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ శంకర్ అసోసియేట్ అధ్యక్షులుగా మహమ్మద్ పాషా,అశోక్ ఉపాధ్యక్షులుగా ఈరాలాల్ మహిళా ఉపాధ్యాయులు జి కవిత కార్యదర్శిగా బాబూలాల్ వీరన్న మహిళా కార్యదర్శిగా సువర్ణ,సభ్యుల అంగీకారం మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలపల్లి మండల గౌరవ సలహాదారులు వీరన్న పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛత-హీ- సేవా కార్యక్రమం




ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్): ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛత- హీ -సేవ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలోనూ, సుభాష్ నగర్ జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కళాశాల విద్యార్థులు స్కూలు విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ టి ప్రభాకర్ రావు ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ ఎం ఉమా శంకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి. కృష్ణవేణి, జి శేఖర్, టి రాజు బి సరిత. డి వెంకటేశ్వర్లు పి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు

# మాజీ సిపాయి శ్రీనివాస రావు భౌతిక కాయం మమత వైద్య కళాశాలకు అప్పగింత

సూర్య (మేజర్ న్యూస్). స్థానిక 31 వ డివిజన్ నివాసి, సీనియర్ సిటిజన్, అభ్యుదయ భావాలు కలిగిన మాజీ సిపాయి ఏపూరి శ్రీనివాసరావు(81) శుక్రవారం రాత్రి మృతి చెందారు.సిపాయి శ్రీనివాసరావు 2013,అక్టోబర్ 15 వ తేదీన,,,సాక్షులైన తన భార్య, పిల్లల సమక్షంలో వారి సంతకాలతో తాను మృతిచెందిన పిమ్మట తన, భౌతిక కాయాన్ని మమత మెడికల్ కళాశాలకు ... వైద్య విద్యార్థుల జ్ఞాన సముపార్జన కొరకు ఇవ్వవల సినదిగా తన వీలునామాను మమత వైద్య కళాశాలకు అందజేశారు.మృతుని వీలునామా ప్రకారం శనివారం మృతుని కుటుంబ సభ్యులు డాక్టర్ అన్నం శ్రీనివాసరావు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ అన్నం శ్రీనివాసరావు సమక్షంలో మమత వైద్య కళాశాలకు అప్పగించారు.తొలుత సి.పి.ఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, ఎర్ర శ్రీకాంత్ ,డివిజన్ కార్పొరేటర్ ఎర్ర గోపి , ఎర్ర శ్రీనివాసరావు, బండారు యాకయ్య, భూక్య శ్రీను, భౌతిక కాయాన్ని సందర్శించి అశ్రునివాళితో అంజలి ఘటించారు ఆర్ జె సి విద్యాసంస్థల అధినేత విద్యావేత్త భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు ఆర్ జె సి కృష్ణ ఫోను ద్వారా



కుటుంబ సభ్యులనుకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.సిపాయి సోదరుడు ...ప్రవాస భారతీయులు ఏపూరి హరినాథ్ బాబు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘ అధ్యక్షులు సిద్ధం శెట్టి శ్రీకాంత్, ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొంకిమళ్ళ మృత్యుంజయరావు భౌతిక కాయాన్ని సందర్శించి అశ్రునివాళితో అంజలి ఘటించారు కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలిపారు.

# చిట్టిరామవరం తండాకు రోడ్డు ఏర్పాటు చేయాలి

-బీజేపీ నాయకులు రాంబాబు నాయక్

- రోడ్డు సమస్యలపై ఎంపీతో మాట్లాడతా: బీజేపీ నేత తాండ్ర వినోద్ రావు



కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్ )-

కొత్తగూడెం మున్సిపాలిటీ 11వ వార్డు చిట్టిరామవరం తండాలో శనివారం ఖమ్మం బీజేపీ నేత అభ్యర్థి తాండ్ర వినోద్ రావు పర్యటించి సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ పర్యటనలో స్థానిక బీజేపీ నాయకులు రాంబాబు నాయక్ పాల్గొని వారి దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు. దాదాపు పాతికేళ్ల కిందట చుంచుపల్లి, లక్ష్మీదేవి పల్లి, రామవరం ప్రధాన రహదారులను కలుపుతూ మట్టి రోడ్డును ఏర్పాటు చేశారని చెప్పారు. నాటి నుండి ఆ మట్టి రోడ్డు తారు రోడ్డుగా మారలేదని వాపోయారు. ప్రభుత్వాలు మారినా పాలకులు మారిన చిట్టిరామవరం తండా బ్రతుకు మారదం లేదని చెప్పారు. ఏవేవో కుంటి సాకులు చెబుతూ పాలకులు అధికారులు అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం చూపుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. సుజాతనగర్, చుంచుపల్లి, కొత్తగూడెం మూడు మండలాలకు కేంద్ర బిందువుగా చిట్టిరామవరం ఉంటుందన్నారు. మూడు మండలాల్లో దాదాపు 1100ల ఎకరాల వ్యవసాయ భూములు కలిగి పంట రవాణాకు ఏ మండలంతో కూడా రోడ్డు కనెక్టివిటీ లేదని చెప్పారు. సరైన తాగునీరు లేక ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆర్ఓఆర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు.కాగా స్పందించిన బీజేపీ నేత తాండ్ర వినోద్ రావు ఏళ్లుగా పరిష్కృతం కాకుండా ఉన్న చిట్టి రామవరం తండా రోడ్డు అంశంపై ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డితో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మూడు మండలాలకు కేంద్ర బిందువుగా ఉండి, వ్యవసాయ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన గ్రామానికి ఏ మండలం తో కూడా రవాణా సౌకర్యం లేకపోవడం బాధిస్తుందని ఆయన చెప్పారు. పార్టీలు వేరైనా ఎంతోమంది ప్రజలకు మేలు చేసే ఈ సమస్యపై ఎంపీ తో మాట్లాడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా సిఎండి చిత్తశుద్ధి వల్లే

- ఎస్‌సిఎంకెఎస్ ప్రధాన కార్యదర్శి ఇనపనూరి నాగేశ్వరరావు




కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) -

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా సింగరేణి సి అండ్ ఎండి చిత్తశుద్ధి వల్లేనని సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ ప్రధాన కార్యదర్శి ఇనపనూరి నాగేశ్వరరావు అన్నారు. శనివారం బిఎంఎస్ ప్రధాన కార్యాలయంలో కేంద్ర ఉపాధ్యక్షు రాలు దొడ్డి నిర్మల అధ్యక్షత జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం, తెలంగాణ ప్రభుత్వం 2023 -24 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాలను సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు 5000/- రూపాయల లాభాలు వాటా ప్రకటించడం కాంట్రాక్ట్ కార్మికుల ఐక్య విజయంగా భావిస్తున్నామన్నారు. ఈ విజయానికి సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం చిత్తశుద్ధి ఎంతో ఉందని, కాంట్రాక్ట్ కార్మికుల ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలపైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అనేక సందర్భాల్లో చైర్మన్‌ని కలిసినప్పుడు కాంట్రాక్ట్ కార్మికుల లాభాలలో వాటా చెల్లిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, అన్ని సంఘాల పోరాట ఫలితం కాంట్రాక్ట్ కార్మికుల ఐక్య స్ఫూర్తితో ఈ లాభాల వాటా అనేది సాధ్యమైందన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంపుపై కూడా నిర్ణయం తీసుకొని వేతనాలు పెంచే విధంగా వారి జీవితాల్లో వెలుగులు తెచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, వాస్తవంగా పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు 30 శాతం మీద లాభాల వాటా చెల్లించాల్సి ఉండగా రూ.5000/-మాత్రమే ప్రకటించిందన్నారు. అయినప్పటికీ ఒక హక్కు సాధించిన విజయంగా మేము భావిస్తున్నామని, భవిష్యత్తులో వేతనాలు పెంపుకు కాంట్రాక్ట్ కార్మికులంతా ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్ర రాకేష్, గుర్రం స్రుజన్, పిట్టల శేఖర్, మంద అజయ్, బుల సత్యనారాయణ, వాసంశెట్టిసేసాయి తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికుల సుదీర్ఘ పోరాట ఫలితమే లాభాల వాటా ప్రకటన

- అన్ని విభాగాలలోని ప్రతి కాంట్రాక్టు కార్మికుడికి రూ.5వేలు చెల్లించాలి, - ఎస్‌సికెఎస్-సిఐటియు





కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) -

సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులు సుదీర్ఘకాలంగా చేస్తున్న పోరాటాల ఫలితంగానే లాభాల్లో కాంట్రాక్టు కార్మికులకు రూ.5వేలు బోనస్ ప్రకటనపై సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం (ఎస్‌సికెఎస్)- సిఐటియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దూలం శ్రీనివాస్, బి.మధులు కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి సాధించిన లాభాలతో, ఉత్పత్తి,ఉత్పత్తేర పనులలో కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న పనితో మరియు పర్మినెంట్ కార్మికులకు ప్రకటించిన దానితో పోల్చుకున్నప్పుడు కాంట్రాక్టు కార్మికులకు బోనస్ 5000 రూపాయలు చాలా తక్కువ అన్నారు. కనీసం 25000 లేదా బోనస్ చట్టం ప్రకారం 20 శాతం అయినా ప్రకటించి వుంటే బావుండేదన్నారు. అయితే దీని ద్వారా కాంట్రాక్ట్ కార్మికులు ఒక హక్కును సాధించుకోగలిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కూడా ఇచ్చిన హామీలు అమలు చేయాలని గత 9 నెలలుగా పట్టు విడవకుండా నిరంతరం ఆందళనలు చేస్తూనే వున్నారు. ఈ కాలంలో ప్రజా ప్రతినిదులందరికి అనేక వినతిపత్రాలు ఇచ్చారు. కోల్ బెల్ట్ పర్యటనకు వచ్చిన ప్రతి ప్రజాప్రతినిదులకు కాంట్రాక్టు కార్మికులు వినతి పత్రాలు ఇచ్చారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు చేసిన నిరంతర సుదీర్ఘ పోరాటం ఫలితంగా లాభాల భోనస్ హక్కును సాధించుకున్నారు. లాబాల భోనస్‌ను సాధించున్న కాంట్రాక్టు కార్మికులు అతి ముఖ్యమైన వేతనాల పెరుగుదల కోసం తమపోరాటాన్ని కొనసాగించాలని పోరుబాట పట్టాలని తెలిపారు.

# డాక్టర్ విజేందర్ రావు సేవామార్గం ఆదర్శనీయం

-టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్ )-

ప్రముఖ వైద్యులు, సామాజికవేత్త, రోటరీ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ విజేందర్ రావు మృతి బాధాకరమని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. శనివారం రామవరం స్వర్ణభారతి స్కూల్ లో ఏర్పాటు చేసిన డాక్టర్ విజేందర్ రావు సంస్మరణ సభలో పాల్గొన్న సీతారాములు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంత డబ్బు సంపాదించాచమన్నది ముఖ్యం కాదు ఎంత మందికి సహాయ సహకారాలు అందించామన్నదే గుర్తుంచుకోవాలన్న శైలిని అందరు పాటించలన్నారు. సామాజిక సేవే ధ్యేయంగా దేశ విదేశాల్లో ఎంతో మందికి ఆయన ఆపన్న హస్తం అందించారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరితో స్నేహభావం కలిగి అందరినీ కలుపుకుంటూ నడుచుకునే గొప్ప సామాజిక సేవకుడు డాక్టర్ విజేందర్ రావు అని కొనియాడారు. అంబేద్కర్ దారిలో నడుస్తు పే బ్యాక్ సోసైటీ అంటూ తన సొంత ఖర్చులతో ఎన్నో సేవాకార్య క్రమాలు చేసిన ఆయన ప్రజా సంఘాలకు తీరని లోటని తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఈ నెల 23 ఉమ్మడి ఖమ్మం జిల్లా జూడో జిల్లా జట్ల ఎంపికలు

- జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి వాసిరెడ్డి నరేష్‌కుమార్



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) -

హన్మకొండలో జరుగు రాష్ట్ర స్థాయి జూడో పోటీలలో పాల్గొనే ఉమ్మడి ఖమ్మంజిల్లా జూడో జిల్లా జట్ల ఎంపికలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాఠశాల క్రీడ సమాఖ్య (ఎస్‌జిఎఫ్) వారి ఆధ్వర్యంలో ఈ నెల 23 కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో నిర్వ హించబడునని జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి వాసిరెడ్డి నరేష్‌కుమార్ తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఉదయం 10 గంటలలోపు ప్రగతి మైదానంలో హాజరు కావాలని, పూర్తి వివరాలకు 9951274678 నంబరుకు సంప్రదించాలని సూచించారు.

# శ్రీ పాండురంగ భజన మందిరం ఈఓగా కె.సులోచన



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) -

పట్టణపరిధిలోని శ్రీ పాండురంగ భజన మందిరం కార్యనిర్వహణాధి కారిగా కే.సులోచన శనివారం పదవీ భాద్యతల స్వీకరించారు. గత ఈఓ హరిచంద్ర శేఖర్ నుండి కె.సులోచన బాధ్యతలు స్వీకరించారు.

# నిరుద్యోగులను అన్యాయం చేస్తున్న సింగరేణి యాజమాన్యం

- గ్రాడ్యుయేట్ మైనింగ్ ట్రైని 'కీ' పేపర్‌ను సరిచేసి ఫైనల్ రిజల్ట్ ప్రకటించాలి

- తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - సింగరేణి సంస్థ మార్చి నెలలో ఎక్స్టర్నల్ నోటిఫికేషన్ కోసం ట్రైని మైనింగ్, సివిల్ ఎలక్ట్రికల్ తదితర ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్‌ల పరీక్షకు సంబంధించి ఫైనల్ కీని విడుదల చేసి ఫైనల్ మెరిట్ లిస్టుని తయారు చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం డిమాండ్ చేశారు. వెంటనే ఫైనల్ కీని విడుదల చేసి మెరిట్ లిస్టు ప్రకటించపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని, నిరుద్యోగులు బాధితుల తరపున కోర్టును కూడా ఆశ్రయిస్తామని కోట శివశంకర్ హెచ్చరించారు. నిరుద్యోగులకు న్యాయం చేయాలని నిరుద్యోగుల తరపున తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క జోక్యం చేసుకొని సింగరేణిలో జరుగుతున్న పరీక్షల విధానంలో లోటుపాట్లను సరి చేయాలని, నిజంగా కష్టపడి చదివి మెరిట్ ఆధారంగా వచ్చిన వాళ్లకే న్యాయం చేయాలని కోరారు. సింగరేణి వ్యాప్తంగా నిరుద్యోగులకు న్యాయం చేయాలని సింగరేణి పరీక్షల వ్యవస్థను పకడ్బందీగా నిర్వహించాలని కోరారు.

## ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల తనిఖీ.

### జిల్లా వైద్య అధికారి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) మండలంలోని సులానగర్ ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల పనితీరును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ శనివారం తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రికార్డులను అన్నిటినీ క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు సలహాలు సూచించారు అన్నారు. ఉద్యోగులందరూ క్షేత్రస్థాయిలో సమయ పాలన పాటిస్తూ ఆశా కార్యకర్తలతో కలసి గృహ సందర్శనలు, ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. సీజన్లో వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని, వ్యాధుల బారిన పడి ప్రజల ఆరోగ్యము డబ్బు సమయం వృధా కాకుండా ప్రజలను చైతన్య పరచడమే పారామెడికల్ వైద్య సిబ్బంది ప్రధాన బాధ్యత అన్నారు . ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి ,ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, నర్సింగ్, ఆఫీసర్ జగదాంబ ,సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, నాగు బండి వెంకటేశ్వర్లు ,గుజ్జ విజయ, కౌసల్య, సింగ్, దానసరి రాంబాబు, అరుణాదేవి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు వృత్తి విద్యా కోర్స్ లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలి

- జీఎం (సెక్యూరిటీ) కె.శ్రీనివాసరావు



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - మహిళలు వృత్తి విద్యా కోర్స్ లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని జిఎం(సెక్యూరిటీ) కె. శ్రీనివాసరావు అన్నారు. శనివారం కేసిఓఏ క్లబ్, ఎంసి క్వార్టర్స్, బాబుక్యాంప్, పోస్ట్ఆఫీస్, గౌతమ్‌నగర్ మహిళలకు సింగరేణి కార్పొరేట్ ఏరియాలోని సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత బ్యూటీషియన్, మగ్గం వర్క్, టైలరింగ్ శిక్షణ తరగతులను, కొత్తగూడెం పరిసర ప్రాంత మహిళలకు ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ క్లాసులను జిఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి ముఖ్య ఉద్దేశం ఉద్యోగ కుటుంబ మహిళలు ప్రాజెక్టు ప్రభావిత, పరిసర ప్రాంత మహిళలు ఆర్థికముగా ఎదిగి ఉపాధి పొందాలన్నారు. కొత్తగూడెం పరిసర ప్రాంత మహిళలకు 6 నెలల పాటు నిర్వహించబోయే ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ క్లాసులను ప్రారంభించుకుంటున్నామన్నారు. ఈ వృత్తి శిక్షణ అనంతరం నిర్వహించే పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు " ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ- హైదరాబాద్" వారిచే సర్టిఫికెట్లు కూడా అందచేయబడునన్నారు. ఈ వృత్తి శిక్షణ కోర్సులు నేర్చుకున్న మహిళలు తాము నేర్చుకున్న వృత్తి శిక్షణ ద్వారా యూనిట్లను నెలకొల్పుకొని తమతో పాటు మరికొందరికి జీవనోపాధి కల్పించాలని, అదే విధముగా తాము తయారు చేసిన వాటిని హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ నందు స్టాల్స్ ఏర్పాటుచేసుకొని విక్రయించేందుకు కూడా సింగరేణి సంస్థ సహాయం చేస్తుందన్నారు. అనంతరం 2023-24 సంవత్సరంలో వృత్తి శిక్షణా కోర్సులు నేర్చుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, , సేవా అండ్ కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాసరావు, సేవాసెక్రెటరీ కే.సుజాత, సేవా కో-ఆర్డినేటర్లు ఇజాజ్‌షరీఫ్, మునీల, రమాదేవి, హిమబిందు, రాజేశ్వరి, పుష్ప, వహీదా, దీప, స్వర్ణలత, శిక్షకులు యాకుబ్బి, ఇందుమతి, ఇందిర, ఫర్జానా, ఇతర సేవాసభ్యులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలు మానుకోవాలి

### -సిఐటియూ ఐసిడిఎస్ డి డబ్ల్యు ఓకి వినతి పత్రం



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేస్తూ వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఆర్జాతండాలోని మూడవ తరగతి పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ.వెంకటమ్మ జి. పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటీయూ) డి డబ్ల్యు ఓ కి వినతి పత్రం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థలో మార్పులు చేస్తామని, అంగన్వాడీ కేంద్రాలను ప్లే స్కూల్స్ గా మారుస్తామని, మూడవ తరగతి వరకు అంగన్వాడీ కేంద్రాలలో విద్యాబోధన ఉంటుందని, ప్రతి సెంటర్ కు ఒక టీచర్ ను నియమిస్తామని 2024 జులై 19న హైదరాబాదు సచివాలయంలో విద్యావేత్తలు, విశ్రాంతి అధికారులతో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ప్రకటించారన్నారు. ఈ నిర్ణయం ఐసిడిఎస్ కు నష్టమని, అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ ఉపాధి ప్రశ్నార్థకమవుతుందని ఇది నూతన జాతీయ విద్యా విధానం చట్టం అమల్లో భాగమని ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. జూలై 21న యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం ద్వారా తెలియజేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఐసిడిఎస్ అంటే కేవలం విద్య మాత్రమే అని భావించడం సరికాదని అన్నారు. ఐసిడిఎస్ అంటే మాతా శిశు మరణాలను, పోషకాహార లోపాన్ని తగ్గించడం, స్కూలు మానివేసే పిల్లల సంఖ్యను తగ్గించడం లక్ష్యమని గుర్తు చేశారు. ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ బాధ్యతలు నుండి పూర్తిగా తప్పుకొని ప్రైవేటీకరణ చేస్తూ 2020లో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ వ్యతిరేకిస్తున్నారని అన్నారు. గర్భిణీ ,బాలింతలు ,చిన్న పిల్లలు, లకు నష్టం కలిగించే ఈ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు . అంగన్వాడి రిటైర్మెంట్ బెనిఫిట్స్ జీవో నెంబర్ 10 ప్రకారం టీచర్కు రెండు లక్షలు హెల్పర్ కు రూ 1లక్ష చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు మరియు, అనుసూర్య, రాంబాయి, కృష్ణవేణి, బాలమ్మ, లక్ష్మీ, పద్మ, సావిత్రి, లావణ్య, పాల్గొన్నారు.

## లాభాల్లో కార్మికులకు రూ 1550 కోట్లను పంచాలి

- టీబిజికెఎస్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం ఏరియాలో రామవరంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో టీబిజికెఎస్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ పాల్గొని ఈ సంవత్సరం సింగరేణి కార్మికులకు ప్రకటించిన లాభాల పై మాట్లాడడం జరిగింది. గత ఆర్థిక సంవత్సరంలో రూ 2222 కోట్లు లాభాలు వచ్చాయని, దీనిలో 32 శాతం అనగా దాదాపు రూ 710 కోట్లను కార్మికులకు దసరా కానుకగా పంచడం జరిగిందని తెలిపారు. ఈ ఏడాది రూ 4701 కోట్ల లాభాలు వచ్చాయని, ప్రభుత్వం చెప్పిన విధంగా 33 శాతం లాభాలు ప్రకటిస్తే మొత్తంగా దాదాపు రూ 1550 కోట్లను కార్మికులకు పంచాల్సి ఉందన్నారు. లాభాలలో సగం తీసి రూ 2289కోట్లు కంపెనీ డెవలప్ మెంట్ కొరకు అంటున్నారని, రూ 4701కోట్లల్లో నుండి 33% రూ 1550 కోట్లు కార్మికులకు ఇస్తే మిగిలిన 67% రూ 3150కోట్లు కంపెనీ డెవలప్ కోసమే కదా అని ప్రశ్నించారు. వచ్చిన లాభాల్లో సగం తీసి ఆ సగంలో నుండి 33%ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. కార్మికులకు లాభాలను పెంచి ఇచ్చారా తగ్గించి ఇచ్చారా ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కుసన వీరభద్రం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య. తదితరు నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో ముమ్మరంగా మహిళా కాంగ్రెస్ సభ్యత్వం



**–తోట దేవి ప్రసన్న**

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–

కాంగ్రెస్ ప్రభుతంలోనే మహిళా సాధికారత, మహిళా చైతన్యము, ఆర్థిక ప్రోత్సాహకాలు, రాజకీయాలలో ఉన్నత పదవులు ఇచ్చి మహిళలను గౌరవిస్తున్నదని ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అన్నారు. శనివారం వార్డుల వారీగా జరిగిన మహిళా కాంగ్రెస్ కార్యక్రమంలో దేవి ప్రసన్న మాట్లాడుతూ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 40 ఏళ్ల క్రితం మహిళా కాంగ్రెస్ ని ప్రారంభించడం జరిగిందన్నారు. మహిళా కాంగ్రెస్ మహిళల సాధికారత, భద్రత , ఉన్నతి కోసమే కాకుండా ప్రజా సమస్యల కొరకు పోరాటం చేస్తున్నదన్నారు. ఈనెల 15వ తేదీన మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం రోజు మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదును లాంఛనంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు.రూ 100 లు చెల్లించి సభ్యత్వాన్ని ఆన్లైన్ చేయించుకుంటున్నారన్నారు. 33 జిల్లాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందని, ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సభ్యత్వ కార్యక్రమము ముమ్మరంగా కొనసాగుతుందన్నారు. అన్ని వర్గాల మహిళలు మహిళా కాంగ్రెస్ సభ్యత్వాన్ని స్వీకరించి జయప్రదం చేయాలని కోరారు. జిల్లా కమిటీ బ్లాక్ మండల్ టౌన్ విలేజ్ కమిటీలు వారికి నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తిచేయాలని కోరారు.

# ఎస్పీ చేతులమీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న ఎస్సై రాణా ప్రతాప్

**– అభినందించిన ఎస్పీ రోహిత్ రాజ్**



**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) –**

తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య ఆధ్వ ర్యంలో రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం అనేక చర్యలు చేపట్టారు. సమాజ శ్రేయస్సే లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నారు. విధి నిర్వహణ పట్ల అంకితభావంతో బాధ్యతగా మెలిగిన పోలీస్ అధికారులకు ప్రశంసా పత్రాలు అందచేసారు. కార్యక్రమంలో భాగంగా జూలూరుపాడు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న రాణా ప్రతాప్ సేవలను గుర్తించి ఉన్నత స్థాయి అధికా రులు ప్రత్యేకంగా అభినందించారు.

ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రోహిత్ రాజ్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని ఎస్ఐ బానోత్ రాణా ప్రతాప్ అందుకున్నారు. విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా మెలిగిన రాణా ప్రతాప్ ను ఎస్పీ రోహిత్ రాజ్ అభినందించారు.ఈ కార్యక్రమంలొ అడిషనల్ ఎస్పీ పరితోష్ పంకజ్, భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంగ్వార్ పాల్గొన్నారు. పోలీస్ శాఖ ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు అందుకోవటం పట్ల ఎస్సై రాణా ప్రతాప్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ ను పలువురు ప్రముఖులు, శ్రేయోభిలాషులు, మిత్రులు ప్రత్యేకంగా అభినందించారు.

# కాంట్రాక్ట్ కార్మికుల ఐక్య పోరాటాల ఫలితంగానే రూ.5 వేల లాభాల వాటా

**– వేతనాల పెరుగుదలకై కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలి**

**– సింగరేణి వ్యాప్తంగా ఖాళీగా ఉన్న క్వార్టర్స్ ను కాంట్రాక్ట్ కార్మికులకి ఇవ్వాలి –**

**– సిఎండి బలరాం చిత్తశుద్ధి మూలంగానే కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా**

**– పిఎస్‌సిడబ్ల్యూయు, ఇఫ్టూ రాష్ట్ర కార్యదర్శి పెద్ద బోయిన సతీష్**



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –**

కాంట్రాక్ట్ కార్మికుల ఐక్య పోరాటాల ఫలితంగానే రూ.5 వేల లాభాల వాటా సాధ్యమైందని ఇఫ్టూ. పిఎస్‌సిడబ్ల్యూయు, రాష్ట్ర కార్యదర్శి పెద్దబోయిన సతీష్ అన్నారు. శనివారం కొత్తగూడెం కార్పొరేటర్ పరిధిలో బాబుక్యాంప్, రైటర్ బస్తి తదితర డిపార్ట్మెంట్లలోజరిగిన మీటింగ్‌లలో సతీష్ మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5 వేల లాభాల వాటా ప్రకటించడం కాంట్రాక్ట్ కార్మికుల ఐక్య విజయంగా భావిస్తున్నాం. ఈ విజయానికి గౌరవ శ్రీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బలరాం చిత్తశుద్ధి ఎంతో ఉందని, అనేక సందర్భాల్లో చైర్మన్‌ని కలిసినప్పుడు కాంట్రాక్టు కార్మికులకు లాభాలలో వాటా చెల్లిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అన్ని సంఘాల పోరాట ఫలితం, కార్మికుల ఐక్యత స్ఫూర్తితో ఈ లాభాల వాటా అనేది సాధ్యమైంది. ఇదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుపై కూడా నిర్ణయం తీసుకొని వేతనాలు పెంచే విధంగా వారి జీవితాల్లో వెలుగులు తెచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. అలాగే సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న క్వార్టర్స్‌ను సొంత ఇల్లు లేని కాంటాక్ట్ కార్మికులకు అందించాలన్నారు. 2013 నుంచి రావలసిన హై పవర్ కమిటీ వేతనాలు ఇవ్వకుండా సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల వేతనాలను మిగిల్చుకున్నది. ఆ వేతనాల మిగులే నేడు సింగరేణి వస్తున్న లాభాలు. వాస్తవంగా పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 50 శాతం మీద లాభాల వాటా చెల్లించాల్సి ఉండగా రూ.5000 మాత్రమే ప్రకటించింది. అయినప్పటికీ ఒక హక్కు సాధించిన విజయంగా మేము భావిస్తున్నాం. భవిష్యత్తులో వేతనాల పెంపుకు కాంట్రాక్ట్ కార్మికులంతా ఐక్య పోరాటాన్ని సిద్ధం కావాలని. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై పోరాటంలో ఇఫ్టూ ఎప్పుడు ముందుంట ుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎం.చంద్రశేఖర్, కార్మికులు సంధ్య, అరుణ, కృష్ణ, పద్మ, మంగ, నరసింహా, భగవాన్, మరియా, శిరీష, నాగలక్ష్మి, రాధా, పుష్పరాజ్, నిర్మల, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, పోశం, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు టీవీ, సెల్ఫోన్ లు చూడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే

**– దసరా సెలవుల్లో పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**– పిల్లలకు చదువులు డిస్టర్బ్ కాకుండా ఆన్లైన్ క్లాసులు నిర్వహిస్తాం**

**– జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఎండి వాజీద్**





**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–**

విద్యార్థులు పాఠశాల నుంచి ఇండ్లకు వెళ్లిన తర్వాత ఇంటి వద్ద వారు టీవీ, సెల్ ఫోన్లు, చూడకుండా చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైనే ఉందని. చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఎండి వాజిద్ తల్లిదండ్రులకు సూచించారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులు పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వాజీద్ మాట్లాడుతూ ఐదు నెలల్లో 10వ తరగతి ఎగ్జామ్స్ రాబోతున్నాయని, ఈ ఐదు నెలల్లో తమ పిల్లలు ప్రతి రోజు పాఠశాలకు వచ్చేలా తల్లిదండ్రులు చూడాలన్నారు. ముఖ్యంగా ఇంటి వద్ద పిల్లలు సెల్ ఫోన్లు, టీవీలు, చూడడం ద్వారా పాఠశాలలో చెప్పిన పాఠాలు పూర్తిగా మరిచిపో తున్నారని. దీనిని దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు పిల్లలకు సెల్ ఫోను, టీవీలు, చూడకుండా చేయాలన్నారు. అలాగే మరో పది రోజుల్లో దసరా సెలవులు రాబోతున్నాయని. ఈ సెలవుల్లో పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిరోజు వారు కనీసం రెండు గంటలు చదువుకునేలా చూడాలన్నారు. ఉపాధ్యాయులు దసరా సెలవుల్లో కనీసం ఒక రెండు గంటలు ఆన్లైన్ ద్వారా జూమ్ క్లాసులు చెప్పేందుకు ప్రయత్నం చేస్తున్నామని, దీంతో వారికి కూడా చదువుకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఇలా అందరూ కలిసి సమిష్టిగా కృషి చేస్తే వచ్చే పదో తరగతి పరీక్షల్లో 100కు 100 శాతం రిజల్ట్ వచ్చేలా ఉపాధ్యాయులుగా తాము కృషి చేస్తామని తల్లిదండ్రులకు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పేరెంట్స్ పాఠశాలలో ఇచ్చిన యూనిఫామ్ నాణ్యత లేకపోవడంతో ఇచ్చిన మూడు నెలలకి చినిగిపోతున్నాయని అలాగే కుట్లు ఊడిపోతున్నాయని ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లారు. ఇదే విషయాన్ని జిల్లా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. పాఠశాలలో టాయిలెట్లు మరుగుదొడ్లు మినరల్ వాటర్ లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నెలలో విద్యార్థులకు, విద్యార్థినీలకు వేరువేరుగా టాయిలెట్లు నిర్మాణం పూర్తవుతుందని అవి అందుబాటులోకి వస్తాయన్నారు, అలాగే ఎమ్మెల్యే పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ ను మంజూరు చేశారని అది కూడా త్వరలోనే అందుబాటులోకి వస్తుందని తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.